19 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 141 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రాజ్యాంగపరంగా బీసీలకు రిజర్వేషన్ కావాలి

-హైదరాబాద్ లో బందులో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్




త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం

ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందచేస్తాం



## తల్లిదండ్రులను పట్టించుకోని
# ఉద్యోగులపై చర్యలు

త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి

గ్రూప-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్18( వెలుతురు):** నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం

## 'దండుపాళ్యం' పాలన ఎవరిదో
# అందరికీ తెలుసు

- వాళ్ల అంతర్గత కుమ్ములాటలను కప్పిపుచ్చుకునేందుకే మాపై కట్టుకథలు
- గత పాలనా వైఫల్యాల చరిత్రను దాచేందుకే ఈ మైండ్ గేమ్
- మా మంత్రులందరిదీ ఒకటే జెండా... ఒకటే అజెండా...
- గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అసహనం, నిరాశతోనే మా 'కేబినేట్'పై నిరాధారమైన ఆరోపణలు



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:** 'దండుపాళ్యం' పాలన అంటే ఎవరిదో అందరికీ, ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అందుకే గట్టిగా కర్రు కాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు. అధికారం లేదన్న అసహనం, నిరాశలో 'కేబినేట్'పై ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను ఆయన శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. మంత్రుల మధ్య కుమ్ములాటలు, కేబినేట్ సమావేశంలో వర్గాలుగా విడిపోయి గొడవలు పడ్డారంటూ కట్టుకథల్ని సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారంతా సినిమాల్లో 'రచయితలు' గా ప్రయత్నించాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని హితవు పలికారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినేట్ సమష్టిగా రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో అహర్నిశలు శ్రమిస్తున్న మా మంత్రులకు ప్రత్యేకంగా వ్యక్తిగత అజెండా అంటూ ఏదీ

## సొంత నిర్ణయాలను
# పక్కన పెట్టండి

ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి

విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి

అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

## బిజెపి ద్వంద్వ నీతిని వీడాలి

బిసి బిల్లు ఆమోదంపై స్పష్టత ఇవ్వాలి: పొన్నం



**హైదరాబాద్,అక్టోబర్ 18( వెలుతురు):** రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆమోదించినా ఎందుకు చట్టబద్దత

## ప్రశాంతంగా
# బిసి బంద్



**హైదరాబాద్,అక్టోబర్18( వెలుతురు):** బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు

## బీసీలకు న్యాయం చేయాలంటే కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి

- మంత్రి సీతక్క



**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 18:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీ బంద్ ను పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క ప్రజాభవన్‌లో పర్యవేక్షించారు. ఆమెతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, సాట్స్ చైర్మన్

## తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం

రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత


ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,అక్టోబర్ 18( వెలుతురు):** తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి



## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్దరణ చేస్తాం

- సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



**పాట్నా,అక్టోబర్ 18( వెలుతురు):** జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం

## రాష్ట్ర ప్రభుత్వం పత్తి సేకరణలో సీసీఐ కు సంపూర్ణ సహకారం అందిస్తున్నది

- మంత్రి తుమ్మల



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:** కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ కొత్తగా తెచ్చిన నిబంధనలతో జిన్నర్లు ముందుకు రాని సమయంలో కూడా పలు దఫాలు చర్చలు జరిపి కొనుగోళ్లలో ప్రతిష్టంబన తొలగించి, ప్రక్రియ వేగవంతము చేసింది కూడా రాష్ట్ర ప్రభుత్వమే పత్తి రైతులకు మద్ధతు ధర దక్కే విషయములో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తీసుకొన్న చర్యలు, అనగా సీసీఐతో చర్చలు,

## స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

- గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం,అక్టోబర్ 18( వెలుతురు):** స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని

## ఎపి ఉద్యోగులకు శుభవార్త

పెండింగ్‌లో ఒక డిఎ ఇవ్వడానికి అంగీకారం

ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు

గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టిందని విమర్శ

**అమరావతి,అక్టోబర్ 18( వెలుతురు):** రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం

## జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

- ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి
- పార్టీ నేతలకు బాబు హితబోధ

**అమరావతి,అక్టోబర్ 18( వెలుతురు):** జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు.



## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ చేస్తాం

గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి . డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్ట్ చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు. మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులను చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సూచనలు చేశారు.

### సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

**హైదరాబాద్,అక్టోబర్ 18( వెలుతురు):**

సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్దతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

### బీసీలకు న్యాయం చేయాలంటే
### కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి

శివసేనారెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఇతర నేతలతో కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నేతలు "జై బీసీ", "బీసీల ఐక్యత వర్ధిల్లాలి", "బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిద్దాం" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ఉద్దేశ్యంతో ఈరోజు బీసీ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బందును విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ల కోసం మా ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందుకే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి, కులగణన ప్రక్రియను ఎక్కడా లోపం లేకుండా పూర్తి చేశాం. బీసీ రిజర్వేషన్ల పెంపు కోరుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదించాం, కానీ ఆ బిల్లు ఆరు నెలలుగా కేంద్రం వద్ద పెండింగ్లో ఉంది," అని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయకుండా బిల్లును నిలిపి వేస్తోందని ఆమె విమర్శించారు. "బిజెపి పార్టీ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తోంది. తెలంగాణలోని బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లకు మద్దతిస్తామంటారు, కానీ ఢిల్లీలో వారి పెద్దలు 'నో' అంటారు. బీసీ అని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ గారు తెలంగాణ బీసీ బిల్లుకు వెంటనే ఆమోదం తెలపాలి" అని సీతక్క డిమాండ్ చేశారు. "బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో బిజెపి, బిఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదు. కులగణనలో పాల్గొనని వారు బీసీల హక్కులపై మాట్లాడడం హాస్యాస్పదం. వారికి ప్రజలే సమాధానం చెబుతారు" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

### బిజెపి ద్వంద్వ నీతిని వీడాలి

కల్పించరని అన్నారు. బిజెపి ఇక్కడ మద్దతు ఇస్తూ..కేంద్రంలో వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. ఈ ద్వంద్వనీతిని ప్రజలు నిలదీస్తారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. దీనిపై ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వాలన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పత్తి సేకరణలో సీసీఐ కు సంపూర్ణ సహకారం అందిస్తున్నది

కపాస్ కిసాన్ అప్లికేషన్ పై అవగాహన కార్యక్రమము, జిల్లాల వారీ అధికారుల నియమాకం, రైతునేస్తం ద్వారా నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, జిల్లా కలెక్టర్ల ద్వారా సేకరణ కేంద్రాలను నోటిఫై చేయించడం ఇలా ప్రతి ఒక్కటి రాష్ట్ర మంత్రి తమ్మల ప్రత్యక్షంగా పర్యవేక్షించడం తెలిసిందే. ఇలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని అక్టోబరు 22 నుంచి కొనుగోళ్లకు వెళ్తున్న సమయంలో రాష్ట్రం నుండి సహకారం అందించాలని కొంతమంది బిజెపి పెద్దలు మాట్లాడటం విడ్డూరం. పత్తి కొనుగోళ్లలో ప్రతిష్టంబన ఏర్పడినప్పుడు కానీ, పత్తి దిగుమతిపై అమెరికా ఒత్తిడితో ఆంక్షలు ఎత్తివేసి మన రైతుల ప్రయోజనాలు తాకట్టు పెట్టినప్పుడు కానీ కనపడని, వినపడని నాయకులు ఈ రోజు రాష్ట్ర సహకారం, పత్తి సేకరణ అనీ మన ముందుకొస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించడముతో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందా? ఆ మద్దతు ధర రైతులకు దక్కేటందుకు ఏమన్నా చర్యలు తీసుకొంటు న్నార? ఆ ధరలకు ఏమన్నా చట్టబద్ధత ఉందా? కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతుల సుంకం మినహాయింపులను డిసెంబర్ 31, 2025 వరకు పొడిగించాలని నిర్ణయం తీసుకోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అనేక కష్ట నష్టాలకోర్చి, కఠిన వాతావరణ పరిస్థితులను తట్టుకొని సరిగా రైతులకు పంట చేతికొచ్చే దిశలో తీసుకొనే ఇటువంటి నిర్ణయాల వలన రైతుల ఆర్థిక పరిస్థితులు తలక్రిందులయ్యే ప్రమాదముంది. సుంకాల మినహాయింపుతో బహిరంగ మార్కెట్లో ఇప్పటికే పత్తి ధరలు గణనీయంగా పడిపోయాయి. అధిక వర్షాల వలన, వివిధ తెగుళ్ల వలన రంగు మారిన పత్తిని కఠిన నియమాల కారణంగా సీసీఐ ఆ పత్తిని సేకరించనప్పుడు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. ఒకవేళ నిజంగా దేశంలో వస్త్ర పరిశ్రమను పరిరక్షించే విధంగా మీరు చెప్పుకొంటున్న ఈ నిర్ణయం తీసుకునే ముందు, రాష్ట్రాల వారీ ముఖ్యంగా తెలంగాణ వంటి అధికంగా పంట పండించే రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకుండా ఇలా తీసుకొనే ఏకపక్ష నిర్ణయాలు మన రైతుల ఆర్థిక వృద్ధికి తీవ్ర విఘాతం కల్గిస్తాయి ఇటువంటి చర్యలు అత్యవసరమైనప్పుడు ఈ సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి దేశీయ పంట ప్రారంభమైన తర్వాత లేదా గరిష్ట మార్కెటింగ్ సీజన్ లలో, దిగుమతులపై సుంకాలను పెంచే విషయాన్ని కూడా పరిగణించే విధంగా రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తే బాగుంటుంది. రాష్ట్రం నుండి గత సీజన్ లో మరియు ఈ సీజన్ లో మొక్కజొన్న, జొన్న పంటలను మద్ధతు ధరకు సేకరించడానికి రాష్ట్రానికి చేయుతనివ్వాల్సిందిగా విజప్తి చేసాం. అదేవిధంగా మిగతా పంటలపై 25% పరిమితులు ఎత్తివేసే విధంగా పలుమార్లు కేంద్ర మంత్రులను కలుస్తూనే ఉన్నాం. ఇప్పటికీ ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి స్పష్టత లేదు. ఐనప్పటికీ గౌరవ ముఖ్యమంత్రి గారి సూచన మేరకు పత్తి రైతే కాదు, ఏ ఒక్క రైతు కూడా నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థిక భారం మోస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక పత్తి, వరే కాక, అన్ని ఇతర పంటలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతుల ప్రయోజనాలను కాపాడుతుందని, కావున రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్రం ఎప్పుడు ఒక అడుగు ముందే ఉంటుందని, ఒకవేళ నిజంగా రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం మాట్లాడాలని అనుకొంటే మొక్కజొన్న, జొన్న పంటలను కేంద్రం కొనడానికి ఒప్పించడంతో పాటు, ఇతర పంటలపై కేంద్ర విధిస్తున్న 25% పరిమితి ఎత్తివేసే విధంగా ప్రయత్నిస్తే బాగుంటుందని సలహా ఇస్తున్నాను. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోళ్లు జరుపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని , పత్తి కొనుగోళ్ళకు సిద్ధమవుతున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వ సహకారం వంటివి మాట్లాడటం ఏ మాత్రం హర్షనీయం కాదు అన్నారు. రైతులు తమ మొబైల్ నంబర్‌ను సులభంగా అప్‌డేట్ చేసుకునేందుకు వ్యవసాయ శాఖ %ాజుూ ాశీస్త్రవతీ% యాప్ లో ప్రత్యేక ఆప్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. రైతులు తమ పరిధి %ాజుూ%ని సంప్రదించి మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు. దీని ద్వారా పంట అమ్మకాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా లావాదేవీలు జరుపుకోవచ్చని మంత్రి తెలిపారు. గౌరవనీయ వ్యవసాయ మంత్రిగారి విజ్ఞప్తి మేరకు, సీసీఐ (%జశీశీఅ జశీతీజూశీతీఫ్‌ఆశీఅ శీట ×అఆఱు%) తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుమతి ఇచ్చిందని, రైతులు తమ పత్తిని పాత జిల్లాల పరిధిలో ఎక్కడైనా అమ్ముకోవచ్చని అన్నారు. రైతులు తమ సందేహాలు లేదా ఫిర్యాదులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 ద్వారా తెలియజేయవచ్చు. ఈ హెల్ప్‌లైన్ ఉదయం 7:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు వ్యవసాయ %ద% సహకార శాఖ ఆధ్వర్యంలో ఉన్న డైరెక్టర్ మరియు ఎండీ స్థాయ అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగింది. ఈ బృందాలు జిల్లా కలెక్టర్లు మరియు అధికారులు తో సమన్వయంతో రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పర్యవేక్షణ చేస్తాయి అని మంత్రి గారు అన్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్ల పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదవిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ పక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్ధవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.

## ప్రశాంతంగా బిసి బంద్

రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమతరహాలో బిసి ఉద్యమం

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

## రాజ్యాంగపరంగా బీసీలకు రిజర్వేషన్ కావాలి



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్టీలు కల్పిస్తే తీసుకునేందుకు బీసీలు ఏ పార్టీ నేతల మోచేతి నీళ్లు తాగేవారుకాదని, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ కావాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ లో ఆయన పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్ లోని అంబర్పేట్ నియోజకవర్గ బర్కత్ పూర డివిజన్ లో నిర్వహించిన బంద్ లో బీసీ సంక్షేమ నేత ఆర్. కృష్ణయ్య బీజేపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేసారు. స్వయంగా ఎమ్మెల్యే బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బర్కత్ పూర ఆర్టీసీ డిపో ఎదుట బైఠాయించి బస్సులు బైటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని ఏవిధంగానైతే కొందరు నీరుగారిచేందుకు యత్నించరో, అదేవిధంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని సైతం వ్యతిరేకించేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుట్రలు ఎవ్వరు చేసినా అడుగడుగున బీసీలు అడ్డుకుంటారని పేర్కొన్నారు



# భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో బండి సంజయ్ పర్యటన

- పంజాబ్ లో వరద ముంపు ప్రాంతాల పరిశీలన
- గురుదాస్ జిల్లాలో వరదలకు తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాలను సందర్శించిన కేంద్ర మంత్రి
- వరద దెబ్బకు పత్తాలేని సరిహద్దుల్లో పత్తా లేని పాకిస్తాన్ సైనిక సిబ్బంది
- సరిహద్దు ముంపు బాధితులకు నిరంతరంగా అండగా ఉన్న బీఎస్ఎఫ్
- సైనికుల ధైర్య, సాహసాలు, సేవలను కొనియాడిన కేంద్ర మంత్రి
- వారితో కలిసి ఫోటోలు దిగిన బండి సంజయ్
- బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న బండి సంజయ్
- రావి నది వరదలతో వేలాది ఎకరాల్లో కిలోమీటర్ల మేర మేటలు వేసిన ద్రుశ్యాలను పరిశీలించిన కేంద్ర మంత్రి
- 2 ఏళ్లపాటు సాగుకు కూడా పనికిరావని, సర్వం కోల్పోయామన్న రైతులు
- రాష్ట్ర మంత్రులు, అధికారులెవరూ ఇటువైపు కూడా కన్నెత్తి చూడలేదని వాపోయని రైతులు
- కేంద్రమే ఆదుకోవాలని అన్నదాతల మొర
- పంజాబ్ ప్రజలకు మోదీ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి
- అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్న కేంద్ర మంత్రి
- పంజాబ్ కు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం ప్రకటించినట్లు వెల్లడి
- ఇవిగాక రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రం వద్దే ఉన్నాయని చెప్పిన కేంద్ర మంత్రి
- నిరాశ్రయులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోదీ కిట్ల'ను అందించిన బండి సంజయ్
- ఇండ్లు కోల్పోయిన వారందరికీ పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటన
- ఆస్థి, పంట నష్టంపై పూర్తి నివేదిక వచ్చాక సాయం అందిస్తామని హామీ



**పంజాబ్ వెలుతురు అక్టోబర్ 18:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజున పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా నిన్న పంజాబ్ లోని అమ్రుత్సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావితమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరోవైపు పంజాబ్ లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట



పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్



సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మ్రషాలా, నబీ నగర్, బర్రై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా



బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు ద్రుశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు.

అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన ద్రుశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే "ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు.

ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోదీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు. ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినసులతో కూడిన 'మోదీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోదీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు. మరోవైపు పంజాబ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన సాయంత్రం పొద్దుపోయే వరకు కొనసాగనుంది.

## మంత్రి సీతక్కతో గ్రామపంచాయతి కారోబార్ల ఉద్యోగుల సంఘం భేటీ

- తమకు 51 జీఓ నుండి మినహాయింపు,పే స్కేల్ వర్తింప చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించి ఫైల్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**
తెలంగాణ పంచాయితీ రాజ్ శాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతి ఉద్యోగులు (కారోబార్ల) సంఘం ప్రజా భవన్ లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తో శనివారం బేటి అయ్యారు. గత 35 సంవత్సరాలుగా గ్రామపంచాయతి లో కారోబార్లుగా పనిచేస్తున్న తమకు 51 Go ను మినహాయించి,బిల్ కలెక్టర్ లుగా ప్రమోషన్ ఇచ్చి పే స్కేల్ వర్తింపచేయాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు.వెంటనే స్పందించిన మంత్రి సీతక్క 51Go మరియు బిల్ కలెక్టర్ ప్రమోషన్ కు సంబంధించిన ఫైల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పే స్కేల్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ యొక్కా కార్యక్రమములో గ్రామపంచాయతీ కారోబార్స్ రాష్ట్ర నాయకులు మామిడాల నర్సింహులు, శ్రీనివాస చారి, రవి యాదవ్, నాగరాజు, శ్రీధర్ యాదవ్, వెంకటేష్, సురేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే ని పరామర్శించిన మంత్రి సీతక్క



**బెంగళూరు వెలుతురు అక్టోబర్ 18:**
ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారిని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం బెంగళూరులో పరామర్శించారు. ఖర్గే యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్ బంధన్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**
బీహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆర్జేడీ వామపక్షాలతోకూడిన మహాఘట్ బంధన్ అఖండ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీహార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకునిగా పాట్నా నుంచి పర్యటన ప్రారంభించిన మంత్రి పొంగులేటి శనివారం బీహార్‌లోని పశ్చిమ చంపారన్ జిల్లా నూతన్ అసెంబ్లీ నియోజకవర్గం మహాకూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అమిత్ గిరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే బీహార్ ప్రజలను చైతన్యపరిచారని, ఆ రాష్ట్రంలో ఓట్ల కుంభకోణాన్ని ప్రజలకు వివరించి మహాఘట్ బంధన్ విజయానికి బాటలు వేశారని అన్నారు. ఇటీవల మహిళలకు తాయిలాలను పంచిన ప్రధాని నరేంద్రమోదీ ఒక విధంగా వారి కూటమి పరాజయాన్ని ముందుగానే అంగీకరించారని, నవంబర్ 14న జరిగే ఓట్ల లెక్కింపుతో ఈ విషయం సుస్పష్టమవుతుందన్నారు.ఎన్డీయే కూటమి పాలనలో సిఎం నితీష్‌కుమార్ అన్ని రంగాలలో విఫలమయ్యారని ఈసారి ప్రజలు ఆయనను తిరస్కరించబోతున్నారని అన్నారు. బీహార్‌లో నితీష్ కుమార్ – బీజేపీ పాలన కేవలం మాటలకే పరిమితమైందని వాస్తవానికి ఇది అసమర్థ పాలన అని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇప్పుడు బీహార్‌లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, యువతలో నిస్పృహ కనిపిస్తున్నాయని, ఆ రాష్ట్రంలో నుంచి యువత ఉద్యోగాల కోసం వలసపోతోందని అన్నారు. అందువల్లే దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కడ చూసినా బీహార్ యువకులే కనిపిస్తున్నారని, ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. బీజేపీ – జెడీయూ పొత్తు కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదని, సిఎం నితీష్ కుమార్ తన కుర్చీ కోసం నీతిబాహ్య చర్యలకు పాల్పడుతుంటారని ఆరోపించారు. ఈసారి ఇండియా కూటమి విజయం సాధించి ప్రజల్లో కొత్త ఆశలకు , వారి ఆకాంక్షలకు ప్రాణం పోస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. నామినేషన్‌కు ముందు కాంగ్రెస్ వార్‌రూమ్‌లో ఎన్నికల వ్యూహంపై స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చించారు.



బీహార్ కాంగ్రెస్ వార్‌రూమ్‌లో ఎన్నికల వ్యూహంపై శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో చర్చిస్తున్నకాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారంనాడు ఓ హెూటల్‌లో కాసేపు సేదతీరుతున్న కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




బీహార్‌లోని పశ్చిమ చంపారన్ జిల్లా నూతన్ అసెంబ్లీ నియోజకవర్గం మహాఘట్ బంధన్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి అమిత్ గిరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ బీహార్ ఎన్నికల పరిశీలకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## కోతగూడెం గిరిజన విద్యార్థులకు హైదరాబాద్ కంపెనీల్లో ఉద్యోగాలు

### హైదరాబాద్‌లో ఎఫ్ఎఫ్ఎస్సీ 8వ బ్యాచ్ పట్టభద్రుల వేడుక




**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 18:**
ఫర్నిచర్ అండ్ ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్ (FFSC) ఆధ్వర్యంలో మల్టీపర్పస్ అసిస్టెంట్ -ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్‌స్టాలేషన్ (NSQF లెవెల్ 3) కోర్సు 8వ బ్యాచ్ పట్టభద్రుల కార్యక్రమం శనివారం ఎఫ్ఎఫ్ఎస్సీ – ఎన్ఎస్టిఐ క్యాంపస్, విద్యానగర్‌లో జరిగింది. కోతగూడెం, భద్రాచలం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాలనుంచి ఎంపికైన 10 మంది విద్యార్థులు శిక్షణను పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరందరికీ హైదరాబాద్‌లోని అభిమన్యా ఇంటీరియర్స్, ట్రూఫిట్ క్యాబినెట్స్, ప్రిజమ్ ఇంటీరియర్స్, బిడబ్ల్యుఏఎస్ గ్రూప్, ప్రమినెన్స్ హెూంవర్క్స్ వంటి



సంస్థల్లో ఉద్యోగ నియామకాలు లభించాయి. వీరిలో ఎనిమిది మంది అభిమన్యా ఇంటీరియర్స్‌లో చేరనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తన జిల్లాలో మరిన్ని గిరిజన యువతను ఎఫ్ఎఫ్ఎస్సీ శిక్షణా కార్యక్రమాలకు పంపించి, భవిష్యత్తులో కోతగూడెంలోనే ఎఫ్ఎఫ్ఎస్సీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. దక్షిణ ప్రాంత వైస్ ప్రెసిడెంట్ ప్రసాంత్ పి. మాట్లాడుతూ, ఎఫ్ఎఫ్ఎస్సీ ద్వారా డిజైన్, ప్రొడక్షన్, ఇన్‌స్టాలేషన్ విభాగాల్లో 24 కోర్సులు అందిస్తున్నట్లు తెలిపారు. పీఎంకేవీవై వంటి ప్రభుత్వ పథకాలు మరియు కార్పొరేట్ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ శిక్షణ ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించండి: ?? 76739 76699 / 91548 85239

# సంపాదకీయం.. అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం !

తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ది చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్మకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చిరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్దతి మారకుంటే అభివృద్ది అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్దతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా



మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు. ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పు కోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పుల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పులపై ప్రశ్నించాలి. అప్పుడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.


## శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా

**- 4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్**

**- మోసగాడి కోసం పోలీసుల ఆరా**

**తిరుమల,అక్టోబర్18( వెలుతురు):**

తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాప్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవు



తుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

## దీపావాళి అంటేనే దీపాలు వెలగించడం

**- లక్ష్మీపూజలతో పాటు ..ఇంట్లో దీపాల వెలుగు**

**విజయవాడ,అక్టోబర్18( వెలుతురు):**

దీపావళికి ఇంట్లో దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఊరంతా దీపాలు వెలగించే సమయమిది. ఇళ్లల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు. అయితే దీపాలు ఎక్కడెక్కడ వెలగిస్తే మంచిదో కూడా తెలుసుకోవాలి. దీపావళి అక్టోబర్ 20న సోమవారం జరుపుకుంటున్నారు. దీపావళి రోజున లక్ష్మి దేవిని పూజించడంతో పాటు, లక్ష్మి పూజలు చేయించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం కూడా చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున దీపాలు వెలిగించడం వల్ల ఇంటి నుండి ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి వస్తుందని నమ్ముతారు. కాబట్టి, దీపావళి రోజున ఇంట్లో ఆయా ప్రదేశాలలో దీపాలు వెలిగించడం శుభప్రదం. దీపావళి నాడు ఇంటి ప్రాంగణంలో దీపం వెలిగించాలి. ఇది ఇంటి నుండి ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని, జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు. దీపావళి నాడు ఇంటి ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం, అలా చేయడం వల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. దీపావళి రోజున వంటగదిలో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. వంటగదిలో దీపం వెలిగించడం ద్వారా, మీరు అన్నపూర్ణేశ్వరి ఆశీస్సులను పొందవచ్చు. దీపావళి నాడు, తులసి మొక్క దగ్గర దీపం వెలిగించాలి. తులసి మొక్క దగ్గర దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు. ఇది జీవితంలో ఆనందం, శాంతిని ఇస్తుందని నమ్ముతారు. తులసికోట వద్ద కార్తీక మాసంలో కూడా దీపాలు వెలిగిస్తారు. కొందరు దీపావళి నుంచి కార్తీకమాసం వరకు వెలిగిస్తూనే ఉంటారు.

## సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి

**- దీపావళి రోజు లక్ష్మీపూజలకు ప్రత్యేకం**

**- ప్రమిదలలో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం**

**తిరుమల,అక్టోబర్18( వెలుతురు):**

భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది. దీపావళి నాడు లక్ష్మి పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత... ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు. దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన



ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మి పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం, పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం) ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి'గా పరిగణిస్తారు. ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది. దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి. ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా ఆనవాయితీ. అందుకే పూజలు చేసిన మరుసటి రోజు వ్యాపారులు తమ వ్యాపారలకు సెలవు ఇస్తారు.

## ఆదినా మసీదుపై మరోమారు వివాదం

**- యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం**

**కోల్‌కతా,అక్టోబర్18( వెలుతురు):**

భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్డా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్డాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373-1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది' అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు. పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్



అధ్యక్షుడు హిరణ్మోరు గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది. సికందర్ షా సమాధి కూడా ఇందులోనే ఉంది. తాజా పరిణామాలతో ఈ చారిత్రక కట్టడం మరోసారి వార్తల్లోకెక్కింది.

## తెలంగాణ బంద్ లో భాగంగా ఎంజీబీఎస్ ముందు బయట ఇచ్చిన బీసీ నాయకులు

**- బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే**

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈరోజు తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు హైదరాబాదులోని గౌలిగూడ ఎంజీబీఎస్ వద్ద బైఠాయించి బస్సులు బయటకు వెళ్లకుండా ఎగ్జిట్ ముందు కూర్చుని నిరసన తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల న్యాయమైన డిమాండ్లకు కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ సీపీఎం ,సిపిఐ టీజేఎస్ మరియు ప్రజాసంఘాలైన ఎమ్మార్పీఎస్ మాల మహానాడు గిరిజన సంఘాలు కూడా బంద్ కు మద్దతు పలికి విజయవంతం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల సంఘాల వారు వారి యొక్క కులవృత్తులను ప్రదర్శిస్తూ జాతీయ రహదారుల పైన బైఠాయించి వంటావార్పు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల శ్రీనివాస్ విక్రం గౌడ్ కనకాల శ్యామ్ రావులకోల్ నరేష్ ఊర శ్రీనివాస్ బండి గారి భరత్ హౌలే జగన్నాథం అనంతుల సాయి ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ను చూసి ఓటమిని ఖరారు చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ

**- బీసీలను రౌడీలాగా పోల్చుతూ మాట్లాడడం సిగ్గుచేటు**

**- బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ (ఒక బలహీన వర్గాలకు చెందిన బిసి బిడ్డ) అవుతాడని జీర్ణించుకోలేక అతనిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ అవాక్కులు చవాక్కులు పేలుతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద లింగంగౌడ్ మాట్లాడుతూ నవీన్ యాదవ్ నామినేషన్ సందర్భంగా పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ఓర్వలేక నామినేషన్ కార్యక్రమంలో రౌడీలాగా కత్తులు తిపారని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా టికెట్ కన్ఫర్మ్ అయిన దగ్గర నుంచే ఓడిపోతారనే భయంతో ఏదో ఒక సందర్భంలో అభ్యర్థి మీద లేనిపోని ఆరోపణలు సృష్టిస్తున్నారన్నారు. నవీన్ యాదవ్ గెలుపుని ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు గుంటి మహేష్, ఓయు జేఏసీ నాయకులు రవీందర్ నిరంజన్ పాల్గొన్నారు.



శనివారం రోజున బీసీ రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు ఇచ్చిన బందు పిలుపుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వడంతో హిమాయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి రామన్ గౌడ్ బీసీ నాయకులతో కలిసి బందులో పాల్గొనడం జరిగింది.

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**

## స్థానిక సంస్థల్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బంద్ ఓయూలో విజయవంతం.

**- లెఫ్ట్, దళిత, బహుజన, బిసి, స్వతంత్ర, జేఏసీలు, స్కాలర్స్, విద్యార్థులు**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**
జస్టిస్ ఫర్ బంద్ పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అనగా అక్టోబర్ 18 వ తేదీన పిలుపులో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ లెఫ్ట్, దళిత, బహుజన, బిసి, స్వతంత్ర, జేఏసీలు, స్కాలర్స్, విద్యార్థులు ఆధ్వర్యంలో ఓయూలోని అన్ని కళాశాలలో కార్యాలయాలు బైకాట్ చేసి ఆర్ట్స్ కళాశాల దగ్గర మానవహారం కార్యక్రమం నిర్వహించారు ఆ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ఐక్యత వర్ధిల్లాలని, బీసీలకు విద్యా ఉపాధి ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో అదేవిధంగా చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి తార్నాక చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఖాసిం, వైస్ ప్రిన్సిపల్ అసోసియేట్ ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు, ప్రొఫెసర్ రాములు, అసోసియేట్ ప్రొఫెసర్లు సి హెచ్ వెంకటేశ్వర్లు, భినవేణి రామ్ షెఫర్డ్ మాట్లాడుతూ సుమారుగా తెలంగాణ రాష్ట్ర జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉందని విద్య ఉపాధి ఉద్యోగాల్లో అదే విధంగా స్థానిక సంస్థల్లో చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలనే డిమాండు రాజ్యాంగబద్ధమైందని ప్రజాస్వామ్యబద్ధమైందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని పార్లమెంటు వేదికగా ప్రస్తావించి పార్లమెంటులో చట్టం చేసి విధంగా ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో బిజెపి పార్టీపై ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యావత్తు బీసీ ప్రజలు వారి న్యాయమైన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, దళిత, బహుజన, బిసి, స్వతంత్ర, జేఏసీలు, స్కాలర్స్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో దాద్ పల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం**

**- దాద్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మంచాల వెలుతురు అక్టోబర్ 18:** మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మ ల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో సి సి 16 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి ముందుగా 8 లక్షల నిధులతో సి సి రోడ్ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించారు త్వరలో మరో 8లక్షల నిధులతో మరో సిసి రోడ్ ప్రారంభిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ



కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజాపాలన ప్రభుత్వం అన్నారు గ్రామాల్లో అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు ముఖ్యంగా అభివృద్ధి ప్రదాత ప్రియతమ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో దాద్ పల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం అని అన్నారు మా గ్రామానికి సి సి రోడ్ లు కావాలి అని అడగగానే 16లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ వెంకటరమణగౌడ్ పాలకూర్ల శేఖర్ గౌడ్, నేనావత్ రాజునాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగ్ శేఖర్ గౌడ్ జాటోత్ రాజునాయక్ ఎం కుమార్ ఎం జంగయ్య మన్యం రాజు ఎం ఐలయ్య ఎం శ్రీశైలం. జాటోత్ హీరా నాయక్ ఎం వేణు తదితరులు పాల్గొన్నారు

## మంచాలలో తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ ప్రశాంతం జరిగింది

**- కేంద్రప్రభుత్వం పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి**

**- మంచాల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్, ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్**






**మంచాల వెలుతురు అక్టోబర్ 18:** మంచాల మండలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ పిలుపుమేరకు అఖిలపక్ష పార్టీలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ముందుగా ఆరుట్ల గ్రామంలోని దుకాణాలు పాఠశాలలు బంద్ చేయించి అనంతరం మంచాల మండలం కేంద్రంలోని దుకాణాలు పాఠశాలలు మండల కార్యాలయాలు బంద్ చేయించి తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు కలిసి మాట్లాడుతూ బిసి 42శాతం రిజర్వేషన్ అమలు విషయంలో అసెంబ్లీ సాక్షిగా ఆమోదం తెలిపిన బిజెపి ఎమ్మెల్యేలు బీసీ 42 శాతం రిజర్వేషన్ ను అమలు కోసం చేస్తున్న బీసీ రాష్ట్రబంద్ కు బిజెపి పార్టీ బీసీ ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు కేంద్రప్రభుత్వం కావాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా గవర్నర్ దగ్గర పెండింగ్ లో పెట్టించింది అని అన్నారు బిసి లకు న్యాయ పరంగా వచ్చే 42శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే అన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఆమోదంతెలిపిన బిల్లును పార్లమెంట్ లో ఆమోదించి బీసీలకు వచ్చే న్యాయ పరంగా 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తరహాలో బిసి 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమం వేగవంతం చేస్తాం అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం రాము చిందం రఘుపతి నూతన గంటి శేఖర్ లాలగారి జంగయ్య బైకని మహేందర్ యాదవ్, పొలగోని శ్రీకాంత్ సిపిఎం పార్టీ నాయకులు కొండిగారి శంకరయ్య మార బుగ్గ రాములు గణేష్ కొండ గారి ప్రసాద్ గ్రామస్తులు కావలి దర్శన్ ముదిరాజ్ తవిటి యాదయ్య ముదిరాజ్,మంచాల మండల కేంద్రంలో మంచాల మండలం బిసి సాధన సమితి నాయకులు అశ్వాల అశ్వాల బాలరాజు మొగిలి మహేష్ ఓరిగంటి అశోక్ గౌడ్, చిందం శ్రీశైలం మంచాల గ్రామం బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నంలో బీసీ రాష్ట్ర బంద్ ప్రశాంతం

**- అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయాలి అంటూ నిరసనలు**

**- 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**





**ఇబ్రహీంపట్నం వెలుతురు అక్టోబర్ 18:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల బీసీ రాష్ట్రబంద్,పిలుపుమేరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ర్యాలీగా వెళ్తూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ లుఅమలు చేయాలి జైబిసి జైజై బీసీ అంటూ నినాదాలు చేసుకుంటూ దుకాణాలు విద్యాలయాలు బంద్ చేయించి బిసి రాష్ట్రబంద్ ప్రశాంతంగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా నిరసన వ్యక్తంచేశారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకుడు కావలి నరసింహ బీసీ సంఘం చైర్మన్ గొరిగే మల్లేష్ కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని జీవో వచ్చిన తర్వాత కొంతమంది వ్యక్తులు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు అన్నారు అసెంబ్లీసాక్షిగా అన్ని పార్టీల ఎమ్మెల్యేలు బీసీ 42శాతం రిజర్వేషన్ కు చేతులెత్తి ఆమోదం తెలిపిన బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ లోపల ఒక మాట బయటికి వచ్చాక ఇంకో మాట ఇలాంటి నాటకాలు మానుకోవాలన్నారు ఎమ్మెల్యేలు అందరూ ఆమోదం తెలిపి బిసి 42శాతం రిజర్వేషన్ కాపీ గవర్నర్ కుపంపిన విషయం తెలిసింది కావాలని బిజెపి కేంద్రప్రభుత్ వంబిసి 42 శాతం రిజర్వేషన్ లెటర్ ను పెండింగ్ లో పెట్టించింది అన్నారు ఇప్పటికైనా బిజెపి పార్టీ లో ఉన్న బిసి ఎమ్మెల్యేలు నాయకులు కండ్లు తెరిచి బిసి 42శాతం రిజర్వేషన్,అమలుకు మద్దతుగా నిలవాలి అన్నారు బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ బిజెపి పార్టీ అధికారం ఉన్న రాష్ట్రాల్లో ఒకలాగా తెలంగాణ రాష్ట్రాన్ని ఒకలాగా చూస్తున్నాడు అన్నారు వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రధాని మంత్రి నరేంద్రమోడీ స్పందించి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం తెలిపిన బిసికు 42శాతం రిజర్వేషన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలి అన్నారు, లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం వేగవంతం చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజశేఖర్ మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కి సాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు సామెల్, సిపిఐ పార్టీ ఇబ్రహీంపట్నం మండలంకార్యదర్శి కావలి సురేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు,ముచర్ల వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్, బర్ల జగదీష్ యాదవ్, తాళ్ళపల్లి కృష్ణ మాదగోని జంగయ్యగౌడ్, దుసారి బాలశివుడు గౌడ్, బూర జంగయ్యగౌడ్ ముత్యాల శ్రీహరి సంతోష్, బీసీ సంఘాల నాయకులు అఖిల పక్షపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 7 నెలలవుతున్న కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడం అన్యాయం

### టిమ్స్ ఆస్పత్రి ద్వారా నియమితులైన కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బంది ధర్నాలో ఏఐటీయూసీ నాయకుల విమర్శ




బషీర్ బాగ్ వెలుతురు 18 అక్టోబర్ : టిమ్స్ ఆస్పత్రి ద్వారా కరోనా సమయంలో నియమితులైనటువంటి కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బందిని 2022 సంవత్సరం నుండి డీఎంఈ పరిధిలోని వివిధ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించుకుంటున్నారని వారికి ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుండి దాదాపు 7 నెలలుగా జీతాలు రావటం లేదని డిఎంఇ అధికారులకు పదుల సంఖ్యలో వినతి పత్రాలు ఇస్తున్న పెడచెవిన పెట్టినందుకు నిరసన తెలుపుతూ ఈరోజు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం నరసింహాలు తెలియజేశారు. నేడు కోటి లోని డిఎంఈ కార్యాలయం ముందు టీమ్స్ ద్వారా నియమితులై డిఎంఈ పరిధిలో వివిధ ఆస్పత్రుల్లో పనిచేయుచున్న కాంట్రాక్ట్ నర్సింగ్ సిబ్బంది ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బందికి 7 నెలలుగా జీతాలు లేకపోవడం వలన వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితికి వచ్చిందని నెలల తరబడి పనులు చేపించుకుంటున్నటువంటి అధికారులు ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని వహించటం క్షమించరాని నేరమని విమర్శించారు ఒకవైపు కాంటాక్ట్ నర్సింగ్ సిబ్బంది ఏడు నెలలుగా జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతుండగా వీరికి జీతాలు ఇప్పించే అధికారులు మాత్రం నత్తనడకన పనులు నిర్వహిస్తూ ఉద్యోగులకు తీవ్ర నష్టాన్ని కల్పిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు నర్సింగ్ సిబ్బంది జీతాలు చెల్లించాలని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణాలు చేసిన వారికి కనికరం రావడంలేదని తప్పనిసరి పరిస్థితుల్లోనే ఈరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వచ్చిందని ఇప్పటికీ జీతాలు చెల్లించని యెడల డిఎంఈ కార్యాలయం ముందు కూర్చవలసి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం అకాడమిక్ డిఎం ఇ డాక్టర్ కె శివరాం ప్రసాద్ ను కలిసి కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది సమస్యలను వివరించడం జరిగింది. వారు స్పందిస్తూ కాంట్రాక్టు నర్సింగ్ సిబ్బంది అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి అయిందని రెండు వారాల లోపు జీతాలు చెల్లించేందుకు ప్రయత్నిస్తామని యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్ నర్సింగ్ సిబ్బంది నాయకురాలు రజిత లావణ్య సుప్రియ కే శాంతి రత్న సుజాత స్వాతి విజయలక్ష్మి స్వప్న మేఘమాల సంగీత సౌందర్య తదితరులు పాల్గొన్నారు



## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి

**- నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:** పండుగలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని నగర పోలీస్ కమీషనర్ విసి సజ్జనార్ సూచించారు. సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ అధ్యక్షుడు ఎస్. నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. శరత్ శ్యామ్, మున్నా నాయక్ లు శనివారం విసి సజ్జనార్ ను కలిసి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పీస్ కమిటీ ప్రతినిధులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

# ఔషధాల అక్రమ, చట్ట విరుద్ధ కార్యకలాపాల సమాచారం ఇవ్వడి

**సూర్యాపేట వెలుతురు అక్టోబర్ 18:**
ప్రజారోగ్య పరిరక్షణ మరియు ఔషధ తయారీ, వినియోగానికి సంబంధించిన అక్రమ కార్యాకలాపాలను నివారించేందుకు రాష్ట్ర ఔషధ నియంత్రణ పరిపాలన ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-6969 ను ఏర్పాటు చేసింది. ఇట్టి టోల్ నం. అన్ని పని దినాలలో ఉదయం10 గం.లనుండి సాయంత్రం 5.00 గం. ల వరకు అందుబాటులో ఉంటుందని ఉమ్మడి జిల్లా ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు వి. రవి కుమార్ తెలిపారు. ముఖ్యంగా నివాస, వాణిజ్య, పారిశ్రామిక ప్రాంతాలలో మత్తు కలిగించే, నార్కొటిక్ సంబంధిత ఔషధాల తయారీ, వినియోగం, ప్రిస్క్రిప్షన్ లేకుండా అవలంబన కలింగించే మందుల అమ్మకం, గర్భస్రావ కిట్లు మరియు ఇతర నిషేదిత మందుల అమ్ముకాలు, అలాగే మందుల నాణ్యతపై సమాచారం పైన పేర్కొనబడిన టోల్ ఫ్రీ నెంబరుకు అందించగలరని జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన అధికారులు పేర్కొన్నారు. పుజారోగ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత, మరియు అందించిన సమాచారం పూర్తి గోప్యంగా ఉంటుందని తెలిపారు.

## రాష్ట్ర బందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 18**
మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని విద్య ఉపాధిలో బీసీ సబ్ ప్లాన్ కాంట్రాక్టుల్లో 42 శాతంవాటా హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేయడం జరుగుతుంది. కావున ఈరోజు బందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, అంతటి రమేష్, ఎస్కే చాంద్, నాయకులు కోనూరు శ్రీనివాస్, పోతరాజు శంకరయ్య, మిర్యాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, జెట్టి సైదులు, ఎండి ఆజాద్, ముక్కామల నరేందర్, బొడ్డుపల్లి రాజు, మోటి రవీందర్, బొలుగుల కృష్ణ, కేస వీరస్వామి, మోటి నరేష్, వంగాల యాదయ్య వర్కల రమేష్, నల్ల సైదులు, ఎండి అంజద్, గట్టు శేఖర్, గట్టు నరేష్ గాదె శంకర్, నోముల శంకర్, రాము నరేష్ రాజు శంకరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 18**
బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈరోజు 18 న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కొమ్మాయిగూడెం అఖిల పక్షాల తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించి , రాజకీయ రంగాల్లో బీసీ లకు అవకాశాలు పెరగాలని బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని, బీసీ సంఘాలకు మద్దతుగా స్థానిక ఎంపీపీ ఎస్, జడ్పీఎస్ఎస్, స్కూల్స్ బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మాయిగూడెం అఖిల పక్షాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## వెల్వర్తిలో బీసీ నాయకుల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం



**వలిగొండ వెలుతురు న్యూస్ అక్టోబర్ 18**
స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు చేయాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక పిలుపుమేరకు మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు నైతికంగా మద్దతు తెలియజేశారు. రాష్ట్ర బందులో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల (సెంటర్), ప్రాథమిక (హరిజనవాడ) పాఠశాలలు బందు పాటించాలని ప్రధానోపాధ్యాయులకు మెమోరండం అందజేస్తూ బందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ బందు కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి, కలుకూరి చంద్రయ్య, చెవ్వ వెంకటేశం, నానమాల ఉప్పలయ్య, గుండు శేఖర్, పరకాల ముత్యాలు, బత్తెపు శేఖర్, చెముడాల నర్సింగ్, బత్తపు అంజయ్య, మల్లం కిష్టయ్య, పిట్టల కుమార్, మల్లం నరేష్, గుర్రాల రాములు, గుణగంటి రాములు, మారబోయిన పరశురాములు, కలుకూరి శంకరయ్య, బైరు సైదులు, ఎడవల్లి నరసింహ, బత్తెపు శ్రీను, పరకాల దశరథ, వెంకటేశం, మహేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో సంపూర్ణ మద్దతు తెలిపిన విలేకరులు సంఘం

**రామన్నపేట వెలుతురు అక్టోబర్ 18:**
తెలంగాణ రాష్ట్రంలో తేది:18.10.2025న వెనుకబడిన వర్గాలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం అన్ని పార్టీలు కలిసి చేపట్టిన బిసి బందుకు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల విలేకరుల సంఘము నుండి పూర్తి మద్దతు తెలియచేస్తున్నట్లు తెలిపారు. మద్దతు తెలిపినవారిలో దేవిరెడ్డి సత్తిరెడ్డి, కెవిఎస్ రాజు, నోముల శంకర్, వీరమల్ల రమేష్ గౌడ్, కైరాం కొండ సంతోష్, సంగిశెట్టి పాండు,తలారి గణేష్, శ్యామల నాగరాజు,గట్టు శ్రవణ్, భూతం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరిన శాగ రాజ్యలక్ష్మి

### ఏఐసీసీ పర్యవేక్షకులు, ఒడిస్సా రాష్ట్ర మాజీ మంత్రి శరత్ రౌత్ కు వినతిపత్రం అందజేసిన రాజ్యలక్ష్మి



**యాదగిరిగుట్ట , అక్టోబర్ 18 ( వెలుతురు )**
తన పేరును యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్ష పదవికి పరిశీలించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే చల్లూరి పోచయ్య కూతురు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శాగ లాజరస్ సతీమణి శాగ రాజ్యలక్ష్మి కోరారు. శనివారం యాదగిరిగుట్టలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఏఐసిసి పర్యవేక్షకులు ఒడిస్సా రాష్ట్ర మాజీ మంత్రి శరత్ రౌత్ కు ఈ మేరకు ఆమె వినతిపత్రం అందించారు . అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన భర్త కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడని , ఆయన జీవితం అంతా కాంగ్రెస్ పార్టీకి అంకితం చేసి పని చేశారని అన్నారు. తన భర్త శాగ లాజరస్ కాల్వపల్లి సర్పంచ్ గా 1988లో పని చేశారని, ఆలేరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి 1989లో పోటీ చేశారని తెలిపారు. ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా 1990లో పని చేశారని , ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా జనరల్ సెక్రటరీగా 1991లో ఆయన బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. అదేవిధంగా పిసిసి మెంబర్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1999లో పనిచేశారని, రాజపేట జడ్పిటిసిగా 2001లో ఆయన ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. 2008లో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన ఆలేరు ఎమ్మెల్యేగా పోటీ చేశారని వివరించారు. అదేవిధంగా తన తండ్రి చల్లూరి పోచయ్య ఆలేరు ఎమ్మెల్యేగా 1978 నుండి 1983 వరకు ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించారని అన్నారు . పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి అంకితమై తమ కుటుంబం పని చేసిందని ఆమె తెలిపారు . కాంగ్రెస్ పార్టీకి తన తండ్రి , తన భర్త అందించిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి కాంగ్రెస్ పార్టీకే అంకితమైన తమ కుటుంబానికి తగిన విధంగా న్యాయం చేయాలని పార్టీ అధిష్టానాన్ని కోరినట్లు ఆమె తెలిపారు. తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గాను తనకు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవిని ఇవ్వాలని ఏఐసిసి పర్యవేక్షకులు శరత్ రౌత్ కు వినతి పత్రం అందించామని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పెద్దలు తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్స్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నిరసన ర్యాలీ

- బిసి లను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాజీ ఏమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు
- ఉద్యమాలతోనే బిసి ల 42% బిల్లు సాధ్యం KGKS రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ
- బిసి బిడ్డలు రోడ్లపైన వంటా వార్పు కార్యక్రమానికి సిద్ధం కావాలి - గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**
బిసి లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పటికీ బిజెపి పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. EWS రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో పెట్టి అమలు చేశారని బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం. వి. రమణ మాట్లాడుతూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలని, రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. శనివారం రోజున రాష్ట్ర బంద్ జయప్రదంగా జరిగిందని పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బిసి బిడ్డలు 60% పైబడి ఉండి కూడా గత కొన్ని దశాబ్దాలుగా సామాజికంగా రాజకీయంగా,ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్న బిసి వర్గాల ప్రజలు ఇప్పటికయినా రాజకీయ పార్టీలకు, కుల,మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు..రేవంతన్న ప్రభుత్వం పార్టీపరంగా స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్ లు కొంత ఉపశమనం ఐనప్పటికి బిసి ప్రజలకు శాశ్వతం. కాదనీ,రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో మనము పావులు కావొద్దని,మనము అడిగే 42% రిజర్వేషన్ న్యాయపరమైన, రాజ్యాంగం లో పొందుపరిచబడిన విషయమని అన్నారు.. 78 ఏళ్ళ స్వతంత్ర భారతం లో 60% పైబడి ఉన్న BC బిడ్డలు ఇంకా అరువులు జాసి అడుక్కునే పరిస్థితి రావడం Dr BR అంబేద్కర్ రాసిన రాజ్యంగానికి కూడా ఒక మాయని మచ్చ అని అన్నారు..రాజ్యాధికారం తోనే దేశం లో సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరుగుతుందని అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జీఎంపీఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మ, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కేవీపీఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, సీఐటీయూ నాయకులు జి నరేష్, మరియు వివిధ రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు..

## రాష్ట్ర బందులో పాల్గొన్న బిజెపి నాయకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 18**
మండలంలో బిజెపి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్లు లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసి ఆరోజు అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలో వచ్చిన కాడి నుంచి బీసీలను మభ్యపెడుతూ బీసీలను మోసం చేసే కుట్ర పన్నుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అవలంబిస్తున్నటువంటి బీసీ వ్యతిరేక విధానాలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా మోసపూరిత హామీల తోటి బీసీలను 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతుంది. తప్పితే ఈ కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి అనేది లేదు. అని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఏ రోజుకైనా బీసీలకి న్యాయం చేసే పార్టీ బిజెపి పార్టీ మాత్రమే అని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు దావనూరి వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శిలు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ చారి, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శి రేపాక లింగస్వామి బిజెపి నాయకులు సంగిశెట్టి బాలరాజు, ఏనూతుల సురేష్, వావిళ్ళ సంతోష్, బొడ్డుపల్లి సైదులు, మేడి పరశురాం, కన్నెబోయిన నరేష్, కుమ్మరి సంఘం నాయకులు పూసుకురి నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ బంద్ విజయవంతం

### బంద్ కు మద్దతు తెలిపిన, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలు



**జనగామ వెలుతురు అక్టోబర్ 18:**
జనగామ జిల్లాలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ ను జనగామ జిల్లాలో బీసీ జేఏసీ విజయవంతం చేసింది.ఉదయం 5గం,,ల నుండి బీసీ జేఏసీ నాయకులు చౌరస్తా చేరుకొని ఆర్టీసీ డిపో కి తాళం వేసి బంద్ ను ప్రారంభం చేశారు.100 కు పైగా బైకులతో జిల్లా కేంద్రంలో ప్రతీ రోడ్డు తిరుగుతూ బంద్ ను విజయవంతం చేయాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు.బంద్ లో పాఠశాలలు, కళాశాలలు,వ్యాపార సంస్థలు, చిన్న వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.బీసీ జేఏసీ బంద్ కు ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం,మాదిగ కుల సంఘం,వివిధ రాజకీయ పార్టీలు,ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి.వారికి అందరికీ జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు,జాయ మల్లేశం,పండుగ హరీష్,సెవెల్లి సంపత్,దూడల సిద్దయ్య గౌడ్,డా.కల్నల్ బిక్షపతి,బాల్దే సిద్దిలింగం,మేడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్,నారోజు రామేశ్వర చారి,మల్లిగారి రాజు, చింతకింది మల్లేష్, గదెపాక రాం చందర్, ఉడుగుల కిష్టయ్య,కొల్లిపాక నరసింహులు,చౌదరిపల్లి శేఖర్,కంచ రాములు, నాగపురి కిరణ్,బక్క నాగరాజు,సాదిక్ అలీ, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్,వారాల రమేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్,బోట్ల మహేష్,రవీందర్,డా.రాజమౌళి,బైరు బాబు, మద్దోజు గంగా బవాని,చిన్నబోయిన రేఖ, లలన శ్రీ,ఉల్లెంగుల సందీప్, శ్రీను,పులిగిల్ల శివ, లోక్కుంట్ల ప్రవీణ్, మేకల కళింగ రాజు, ప్రశాంత్ యాదవ్,మేకల సమ్మయ్య, అభిలాష్, వెంకన్న, చారి,గన్ను కార్తిక్,నల్లా రాహుల్, సందీప్, చిక్కుడు నాగేష్, గడ్డం కృష్ణ,సేవెల్లి మధు,మంగ రామకృష్ణ, కాగితాల అజయ్, కాముని శ్రీనివాస్,రమేష్, సిద్దులు, శ్రీరామ్, సంజీవ, సంపత్, సానిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పోస్టుమాన్ సిబ్బందికి జాగృతి పత్రిక ఆత్మీయ సన్మానం





**కరీంనగర్ వెలుతురు అక్టోబర్ 18:**
జాగృతి తెలుగు జాతీయవాద వార పత్రిక ఆధ్వర్యంలో శనివారం రోజున కరీంనగర్ ప్రధాన తపాల కార్యాలయంలో పోస్టుమాన్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా జాగృతి పత్రిక బాధ్యులు , కార్యక్రమానిర్వాకులు మాట్లాడుతూ దేశ సేవలో ప్రతి వృత్తి ఒక సాధనమని, పోస్టుమాన్ సేవలు సమాజానికి అతి సమీపంగా ఉండే సేవలని తెలిపారు.జాగృతి పత్రికను సకాలంలో చందాదారులకు చేరవేయడంలో పోస్టుమాన్‌లు చూపిస్తున్న కర్తవ్య నిబద్ధత, సమయపాలన ప్రశంసనీయమన్నారు. గత రెండేళ్లుగా జాగృతి పత్రిక ఆధ్వర్యంలో తపాల సిబ్బందికి సేవా గౌరవం కొనసాగుతోందనీ, . వివిధ సందర్భాల్లో పోస్టుమాన్‌లకు రెయిన్‌కోట్లు, వాటర్ బాటిల్స్, గొడుగులు, టవల్స్ వంటి అవసరమైన వస్తువులు అందజేసి, వారి సేవలకు గౌరవం తెలుపుతున్నామని చెప్పారు. గత 77 సంవత్సరాల నుండి నిర్విరామంగా కొనసాగుతున్న జాగృతి పత్రిక ద్వారా అసలైన సమాచారాన్ని సమాజానికి అందించడంలో పోస్ట్ మెన్ ల భాగస్వామ్యం ఎప్పటికీ ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోస్టుమాస్టర్ తిరుపతి, విభాగ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్,జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్, బట్టు వెంకటేష్, భూమ్ రావు, ఓరుగంటి విష్ణు, బాబురావు , పోస్ట్ మెన్ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చట్ట బద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి..

- బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)




**కూకట్ పల్లి అక్టోబర్ 18 వెలుతురు:**



చట్ట బద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్ లు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం కూకట్ పల్లి, కెపిహెచ్బి 1వ రోడ్డు లో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కూకట్పల్లి బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ జేఏసీ సభ్యులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో, జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. "తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్ లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధన కోసం కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు నామాల శ్రీధర్, శ్రీకాంత్, నవీన్, ఉప్పల శ్రీకాంత్ గౌడ్, నరసింహ, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ చారి, భాస్కర్ చారి, నరసింహ, శంకర్, గోపీ కురుమ, చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్, బంటు ప్రవీణ్, మహేందర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు అడ్డంకి బీజేపీ వైఖరే

- తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి అక్టోబర్ 18 వెలుతురు:**



బీసీ రిజర్వేషన్లు అమలుకు కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీయే అడ్డంకి అని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ శనివారం చేపట్టిన బీసీ బంద్ లో ఉప్పల్ డిపో వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యతనిచ్చి రాజకీయంగా ప్రోత్సహించడం కోసం బీసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచి జీవో నెంబరు 9 ని విడుదల చేశారని కానీ దానికి చట్టబద్ధత కల్పించి బీసీల పక్షాన నిలబడాల్సింది పోయి దానికి అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేస్తుందని ఎద్దేవా చేశారు.బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుండి ఉప్పల్ డిపో వరకు నిర్వహించిన ర్యాలీలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,పీర్జాదిగూడ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్,మహిళ అధ్యక్షురాలు ఎన్ ఎన్ కే దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుపురి కాలనీలో శాశ్వతా ఆధార్ కేంద్రం ఏర్పాటు.

- ప్రారంభించిన తుంగతుర్తి రవి.




**మేడిపల్లి అక్టోబర్ 18 వెలుతురు:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీ రోడ్డు నెంబర్ 23 లో శాశ్వత ఆధార్ నమోదు క్రేంద్రాన్ని నూతంగా ఏర్పాటు చేసారు.నిర్వాహకులు వెంకటేష్ గారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం చాలా సంతోషకరం.ఆధార్ కార్డు ఇప్పుడు ప్రతి పౌరుడికి అత్యవసరమైన పత్రం.ప్రజలందరూ ఈ ఆధార్ నమోదు కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్,సోమలింగం,సత్యనారాయణ,వెంకటేష్ కుటుంబ సభ్యులు,కాలనీ వాసులు,బంధువులు,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం

## శేర్లింగంపల్లి బిసి జేఏసీ నాయకులు

**కూకట్ పల్లి అక్టోబర్ 18 వెలుతురు:**





తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని శేర్లింగంపల్లి బీసీ జేఏసీ నాయకులు హెచ్చరించారు. తెలంగాణా బీసీ జేఏసి పిలుపుమేరకు తెలంగాణా బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ ల బీసీ జేఏసి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా గణేశ్ నేత, కుమార్ యాదవ్, ఏకాంత్ గౌడ్, అమ్రేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ జలకన్య హెూటల్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి బైక్ ర్యాలీగా బయలుదేరి ఎలమ్మ బండ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి మహంకాళి నగర్ సర్కిల్ లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి బీసీ న్యాయబద్ధమైన హక్కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వివేకానంద నగర్ వద్ద ముంబై నేషనల్ హైవే పై బీసీ రిజర్వేషన్ తొమ్మిదవ షెడ్యూల్ లో పొందుపరిచిన 42 శాతం అమలు అయ్యే విధంగా అన్ని పార్టీలు చొరవ చూపే విధంగా చర్యలు కొనసాగాలని బీసీ బంద్ కు మద్దతు తెలుపుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నా బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నా మౌనంగా ఉన్నాము అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చెయ్యకపోతే తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం అన్నా. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా న్యాయపరమైన చట్టాలు తెంచి అమలయ్యే విధంగా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించాలి అన్నారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధి తో పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ నేత, తెల్ల హరికృష్ణ, వంశీ కృష్ణ, నామాల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర, రేపన రాజు, లక్ష్మణ్ , సాయి, అరుణ్, లాలన్, తిరునగరి శ్రీనివాస్, రాందాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని విదంగా ప్రభుత్వ బడుల రూపురేకలు మార్చే దిశగా అడుగులు**

**ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట పెంచడానికి ఇప్పటికే ప్రభుత్వ బడులలో చదివి పదవ తరగతి లో మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 25 లక్షల నగదు బహుమతి**

**మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించిన మౌలిక సదుపాయాలను రేపు ప్రారంభించనున్న రాజ్ గోపాల్ రెడ్డి**

**మర్రిగూడ వెలుతురు అక్టోబర్ 18:**

విద్య వైద్యం తనకు రెండు కళ్ళ లాంటివి అని భావించి ముందుకు వెళ్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్య అనేది గొప్ప ఆయుధమని, ఒక మనిషి జీవనశైలిని మార్చగలిగేది చదువు మాత్రమేనని, ఒక పేదవాడి కొడుకును డబ్బున్న వాడిగా, ఒక గుమస్తా కొడుకుని కలెక్టర్గా చేసేది చదువు మాత్రమే అని నమ్మిన వ్యక్తి గా నాణ్యమైన విద్యను తన నియోజకవర్గ భవిష్యత్తు తరాలకు అందించాలన్న ఆలోచన లో నుండి పుట్టినదే ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన.. మునుగోడు నియోజకవర్గం లో ప్రభుత్వం విద్య ను ప్రోత్సహించడానికి 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల లో పదవ తరగతి చదివి మొదటి స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25 లక్షల నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు... మరో అడుగు ముందుకేసి



ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు... దాంట్లో భాగంగానే గత సంవత్సరం డిసెంబర్లో మర్రిగూడ మండలం పర్యటనికి వచ్చిన రాజగోపాల్ రెడ్డి కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించారు. చిన్నచిన్న ఇరుకు ఇరుకు గదులలో విద్యార్థినులు ఉంటున్నారని గ్రహించిన గౌరవ మునుగుడు ఎమ్మెల్యే అత్యవసరమైన మౌలిక సదుపాయాల కల్పన త్వరగా పూర్తి చేస్తానని మాట ఇచ్చారు.. జూలై 12 2025న తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్న సందర్భంలో మరొకమారు కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సందర్శించారు.. తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, బాత్రూం లు టాయిలెట్స్ సరిపడా లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా... మరుసటి రోజు తన వ్యక్తిగత ఇంజనీర్ల బృందాన్ని కస్తూర్బా విద్యాలయానికి పంపించి కావలసిన మౌలిక వసతుల నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు... మరుసటి రోజు నుంచే కస్తూరిబా బాలికల పాఠశాలలో మౌలిక వసతుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1.50 కోట్ల రూపాయలతో మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల రూపు రేఖలని మార్చి వేశారు...

కస్తూరిబా పాఠశాలలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు

9 అదనపు తరగతి గదుల నిర్మాణం
36 నూతన బాత్రూంల నిర్మాణం
పాత బాత్రూంల ఆధునీకరణ
ప్రహరీ గోడ నిర్మాణం
అదనంగా రెండు ఎకరాల ఆటస్థలం(300 ట్రిప్పుల మట్టిని నింపి) నిర్మాణం
1.5 లక్షల లీటర్ల సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం
60000 లీటర్ల ఇంకుడు గుంత నిర్మాణం
10000 లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పాటు
నూతన బోర్
300 లీటర్ల గీజర్ ఏర్పాటు
వాష్ ఏరియా నిర్మాణం
న్యాప్కిన్ ఇన్సినరేటర్ ఏర్పాటు
ఇన్వర్టర్ ఏర్పాటు
326 మంది విద్యార్థులకు నూతన బెడ్స్
దోమలు రాకుండా యూపీవీసీ విండోస్ మెష్ లు
వంట గదిలోకి డైరెక్ట్ గా మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్
కొత్త డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు
పాఠశాల ఆవరణలో ఫ్లడ్లైట్ల ఏర్పాటు
సెక్యూరిటీ రూమ్ నిర్మాణం

కేజీబీవీ లో కల్పించిన మౌలిక సదుపాయాలను రేపు ఉదయం 10:30 గంటలకు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ప్రారంభిచనున్నారు..

విద్యతోనే మనిషి జీవనశైలి మారుతుందని గట్టిగా నమ్మిన రాజగోపాల్ రెడ్డి గారు తన నియోజకవర్గంలో ఉన్న అట్టడుగు వర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి ఇప్పటికే పలుమార్లు విద్యాశాఖ పైన సమీక్షలు నిర్వహించారు.. ప్రభుత్వ బడుల ఆధునీకరణకు ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి ఒకవైపు ప్రోత్సాహకాలు అందిస్తూనే మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు..119 నియోజకవర్గాలలో ఎక్కడా లేని విధంగా మునుగోడు నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాల రూపు రేఖలు మారనున్నాయి.

# లెక్చరర్ కందుల సోని కి డాక్టరేట్

**-సోని కి డాక్టరేట్ ప్రదానం చేస్తున్న శ్రీనివాస్ నాయక్**

**చిట్యాల వెలుతురు అక్టోబర్ 18:**

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన కందుల సోని కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సూర్యాపేటలో మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న సోని, ప్రొఫెసర్ శ్రీనివాస్ నాయక్ మార్గదర్శనం లో పై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ దక్కింది. పరిశోధన పత్రం సమర్పించడం తో ఆమె కు డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా సోని మాట్లాడుతూ.. ఓయూ నుంచి ఈ పై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ లభించడం ఆనందంగా ఉందన్నారు. పరిశోధన లో తనకు సహకరించిన ప్రొఫెసర్ శ్రీనివాస్ నాయక్, భర్త మేడి స్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ నేపథ్యం.. నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కందుల లింగయ్య, లింగమ్మ కుమార్తె కందుల సోని



చదువులో చిన్నతనం నుంచే చురుకుగా ఉండేది. బ్రాహ్మణ వెల్లంల హై స్కూల్ లో పదవ తరగతి, నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఇంటర్, ఎన్జీ కాలేజీ లో డిగ్రీ , హైదరాబాద్ సైఫాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఓయూ లో పీజీ పూర్తి చేసింది. ప్రస్తుతం సూర్యాపేటలో మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# బిజెపి పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**మునుగోడు వెలుతురు అక్టోబర్ 18:**

కల్వలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త యంపల్ల రవి గారు బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త శంకర్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్.బిజెపి మండల నాయకులు బీసం కృష్ణ.జక్కల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 42 % రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఎత్తివేయాలని మునుగోడు మండల కేంద్రంలో నిరసన

**మునుగోడు వెలుతురు అక్టోబర్ 18:**





శనివారం రోజున మునుగోడు లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బీసీ బంద్ ను అఖిల పక్ష పార్టీలతో కలిసి బందులో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది బీసీ లకు స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్,బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనగంటి కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,బీజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య యాదవ్,BRS పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం కురుమ,సీపీఐ పార్టీ మండల అధ్యక్షుడు చాపల శ్రీను, AIYF జిల్లా కార్యదర్శి తీర్పరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సీపీఐ పార్టీ బీసీ హక్కుల సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాష్,మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న,వట్టికోటి శేఖర్, మారగొని అంజయ్య,బోలుగురి నర్సింహ, ఎరుకొండ శ్రీను,మాలిగా యాదయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బుడిగపాక లింగస్వామి,నేరటి మల్లేష్, దర్శనం వేణు, పాలకూర నర్సింహ, తాటికొండ సైదులు,జిట్టగొని యాదయ్య, జక్కల శ్రీను,జలా వెంకన్న,పగిల్లా బిక్షం,ఈర్ల లింగస్వామి,సాగర్ల లింగస్వామి,మాదగోని నరేందర్,పందుల పాండు,దోటి కరుణాకర్,కంభంపాటి శంకర్,మంటిపెల్లి లక్ష్మణ్,జక్కల శ్రీశైలం,సాయి, నవీన్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# న్యాల్కల్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**- 42 శాతం బీసీ రిజర్వేషన్ హామీ అమలు చేయాలంటూ ధర్నా....**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 18:**
సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. బస్టాండ్ ఎదుట మండల అధ్యక్షులు భోజగొండ శివరాజ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని విద్యాసంస్థలు, దుకాణాలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా భోజగొండ శివరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ హామీని వెంటనే అమలు చేయాలని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ విషయంలో ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.దప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్‌లో చేసిన హామీని నిలబెట్టుకోవాలని, లేదంటే బీసీలు మరింత తీవ్రమైన ఉద్యమాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మల్గి సర్పంచ్ జట్గొండ మారుతీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్, మాజీ సర్పంచ్ బీరప్ప, చల్కి అశోక్, బీజేపీ నాయకులు ఓంకార్ యాదవ్, మల్లేష్, బీజేవైఎం నాయకులు విష్ణు పాటిల్, మధుసూదన్ రెడ్డి, సతీష్ కులకర్ణి, అసిఫ్, నర్సప్ప, లావేష్ పాటిల్, రాజు యాదవ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో స్క్రాప్ షాప్ యజమానులతో పోలీసుల సమావేశం

**- తెలియని వారినుండి వస్తువు కొనుగోలు చేయరాదని హెచ్చరిక...**

**- ఐడి ప్రూఫ్, సీసీటీవీ ఏర్పాటు వంటివి తప్పనిసరి...**



**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 18:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ పరిధిలోని 45 మంది స్క్రాప్ షాప్ యజమానులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల నివారణ కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశామని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా సీఐ శివ లింగం, పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ... ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు స్క్రాప్ విక్రయించేందుకు వస్తే వారి పూర్తి వివరాలు, ఐడి ప్రూఫ్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, సందేహాస్పద లావాదేవీలు లేదా అనుమానాస్పద వ్యక్తులు మీ వద్దకు వచ్చిన యెడల వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. ఆధారాల్లేకుండా బైక్‌లు, ఆటోలు లేదా ఇతర విలువైన వస్తువులను కొనుగోలు చేయరాదని చెప్పారు. స్క్రాప్ షాప్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, లావాదేవీల రికార్డింగ్ నిర్వహణ అవసరమని సూచిస్తూ విచారణకు సహకరించాలని తెలిపారు.

## ఎపి ఉద్యోగులకు శుభవార్త

పడుతుంది. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఏ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళుతుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

**హైదరాబాద్,అక్టోబర్ 18( వెలుతురు):**
హైదరాబాద్ నాచారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తొమ్మిది రోజులపాటు కొనసాగిన సప్త దశ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఆలయ అర్చకులు , తిరుమల వేద పండితులు, అర్చకుల బృందం ..సిద్ధిక్షేత్ర అధిపతి వేంకటేశ్వరుడి పుష్ప యాగోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో బీసీ బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**బీసీ రిజర్వేషన్ల అమలులో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బిఆర్ఎస్ తీవ్ర విమర్శలు...**

**జహీరాబాద్, వెలుతురు అక్టోబర్ 18:**
తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బంద్‌కు జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బంద్ విజయవంతం కావాలని కోరుతూ పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వ్యాప్తంగా వ్యాపార సంస్థలు, దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి. తరువాత తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ వర్గాలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, తరువాత తానే కోర్టులో కేసులు వేయించి స్టే తెచ్చుకున్న తీరు ప్రజలను మోసం చేయడమేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీ జేఏసీ, బిఆర్ఎస్,



బీజేపీ నాయకులు పట్టణంలోని బస్‌స్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల అధ్యక్షులు నర్సిములు, ఝరసంఘం మండల అధ్యక్షులు వెంకటేశం, అమీత్ కుమార్, శికారి గోపాల్, బరూర్ దత్తాత్రి, శంకర్ సాగర్, రాజు శంకర్, బీసీ జేఏసీ నాయకులు పెద్దగొల్ల నారాయణ, హుగ్గెల్లి రాములు, కొండాపురం నర్సిములు, విశ్వనాథ్ యాదవ్, బీసీ మైనారిటీ నాయకులు ఇమ్రాన్, బీజేపీ టౌన్-1 అధ్యక్షులు పూల సంతోష్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్, సుధీర్, బండారి మాదీనం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# బీసీ రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్, వెలుతురు అక్టోబర్ 18:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా రాష్ట్ర బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుతో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం, కల్వకుర్తి, ఆమన్ గల్ లో నిర్వహించిన బీసీ బంద్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ బంద్‌లో ఆయనతో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, "బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు లభించేలా చర్యలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్ఫూర్తితో, భారత్ జోడో యాత్రలో ఆయన ఇచ్చిన హామీ మేరకే తెలంగాణలో కుల గణనను విజయవంతంగా పూర్తి చేశాం," అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లు అమలు చేసేందుకు దశలవారీ చర్యలు చేపట్టిందని చెప్పారు. కులగణన ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి, అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపించినప్పటికీ, ఆరు నెలలు గడిచినా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆమోదం ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై కొందరు హైకోర్టుకు వెళ్లగా, తాత్కాలిక స్టే ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని తెలిపారు.



"కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది కాబట్టి, బీసీ రిజర్వేషన్ల అమలు పూర్తి బాధ్యత కేంద్రానిదే. కులగణన ద్వారానే బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో సముచిత స్థానం లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేయడానికి అంకితభావంతో కృషి చేస్తుంది," అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు

# 'దండుపాళ్యం' పాలన ఎవరిదో అందరికీ తెలుసు

లేదన్నారు. మాకు అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలే మా అందరి అజెండా అని తేల్చి చెప్పారు. మేం వేసే ప్రతి అడుగు రాష్ట్రాభివృద్ధి కోసమేనని, ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని స్పష్టం చేశారు. 'విలువ ఆధారిత వృద్ధే' లక్ష్యంగా మా ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుందన్నారు. మేం పాలనను గాలికొదిలేస్తే గత 20 నెలల్లో రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేవా అని ప్రశ్నించారు. మంత్రులంతా వ్యక్తిగత పంచాయతీలు పెట్టుకుంటే "ఎలీ లిల్లీ" లాంటి అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. మాది మాటల ప్రభుత్వం కాదని... చేతల్లో చేసి చూపించే ప్రజా ప్రభుత్వమని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మీ అంతర్గత కుమ్ములాటలను కప్పిపుచ్చుకోవడానికి మాపై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని సూచించారు. మీ అహంకారపూరిత వ్యవహారశైలి, పాలనా వైఫల్యాల చరిత్రను దాచుకునేందుకు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. విజ్ఞులైన తెలంగాణ ప్రజలు మీ కుతంత్రాలను నమ్మరని గుర్తు చేశారు. రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

### 6 నెలల్లోనే రూ.12,864 కోట్ల ఎఫ్ డీఐలు

'పారిశ్రామికాభివృద్ధి విషయంలోనూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్ డీఐ) ఆకర్షణలో తెలంగాణ ముందంజలో ఉంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లోనే రాష్ట్రానికి రూ.12,864 కోట్ల ఎఫ్ డీఐలు వచ్చాయి. 2023-24లో ఇదే కాలంతో పోలిస్తే 33 శాతం ఎక్కువ కావడం గమనార్హం. దేశంలోనే టాప్ -3 అర్బన్ ఎఫ్ డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. '2023-24లో పరిశ్రమల జీఎస్ వీఏ రూ.2.46 లక్షల కోట్లు. అది 2024-25లో 12.6 శాతం పెరిగి రూ.2.77 లక్షల కోట్లకు చేరుకుంది. వృద్ధి రేటు 8.68 శాతం. గతేడాదితో పోలిస్తే 2.1 శాతం అధికంగా నమోదయ్యింది. అదే జాతీయ సగటు వృద్ధి రేటు 6.2 శాతం మాత్రమే' అని పేర్కొన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ప్రతిపక్షాలకు సూచించారు.

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

**- బిసి రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు**

**- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్,అక్టోబర్18( వెలుతురు):**
కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం



రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు.మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

**మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళ్ల మృతి**

**మంచిర్యాల,అక్టోబర్ 18( వెలుతురు):**
అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.ఈ వార్త తెలియడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**

**- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**

**న్యూఢిల్లీ,అక్టోబర్18( వెలుతురు):**
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు




చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# రోడ్లపైనే మొక్కజొన్న



**వరంగల్, అక్టోబరు 18, ( వెలుతురు)**

రోడ్లపై మొక్కజొన్న పంటలు ఏంటి అనుకుంటున్నారా... నిజమే పంట పొలాల్లో పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై కి ఎక్కుతుంది. మహమ్మదాబాద్ మండల పరిధిలో ఎన్ హెచ్ 167 రోడ్డు పక్కనే ఉన్న సర్వీస్ రోడ్లపై కొందరు రైతులు పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై ఆరబెడుతున్నారు. ఇక్కడ వర కు బాగానే ఉన్నప్పటికీ రాత్రి సమయంలో న లుపు రంగు గల టార్పలిన్ కవర్లను మొక్కజొన్నపై కప్పి పెడుతున్నారు.రాత్రి స మయం కావడంతో కొంతమంది వాహనచోదకులు బ్లాక్ కవర్ కనిపించకపోవడంతో మొక్కజొన్న కుప్పలు కు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటువంటి ఘటనలు మండల పరిధిలో ఇప్పటికే చోటుచేసుకుని ఆసుపత్రి పాలు అయ్యేంద్రు. ఆరబెట్టేందుకు సర్వీస్ రేట్లను ఉపయోగించుకుంటున్న కొం తమంది రైతులు వారు వాహన చోదకులకు ఎంత మేరకు ఇబ్బందులు పెడుతున్నారో వారికి తెలియకుండానే ప్రమాదాలకు కారణమవుతున్నారు. వేగంగా వాహనాలు... అ సలే ఎన్ హెచ్ 167 రాత్రి సమయంలో వా హనాలు కొంత వేగం గానే ఉంటాయి.ఈ తరుణంలో కొంత మేరకు పక్కకు జరిగిన ప లు ప్రాంతాలలో పక్కనే ఉన్న మొక్కజొన్న కుప్పలకు తలి తీవ్ర ప్రమాదాలు చోటు చే సుకుంటున్నాయి. వాహన చోదకులు మొరపెట్టుకుంటున్నప్పటికీ ఎవరికి చెప్పాలి ఎవ రు తీస్తారులే అనుకుంటూ లోలోపలనే మ దిన పడుతుంద్రు. మహబూబ్ నగర్ నుంచి తాండూర్, కోస్గి, చించోలి ముంబై తో పాటు పలు ప్రాంతాలకు ఈ రోడ్డు మీదుగా వాహనాలు వెళు తుంటాయి. ఎలాగైనా రైతులకు రోడ్లపై మొక్కజొన్నలు ఉంచకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు చెబుతున్న మాట. ఎట్టి పరిస్థితుల్లో వాహన చోదకులకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లపై మొక్కజొన్న నే కాదు మరి ఇతర పంటలను కూడా ఆరబెట్టకూడదు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తె లుసు. నిబంధనలు పాటించకుండా వా హన చోదకులకు ఇబ్బందుల గురిచేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# మాటల మంటలు

**కరీంనగర్, అక్టోబరు 18, ( వెలుతురు)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగుతోంది. రసమయి బూతు పురాణంతో



కూడిన అసహ్య ఆడియో లీక్ గురువారం కలకలం రేపగా తాజాగా శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడిన ఆడియో ఒకటి రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.'మీడియా ప్రతినిధులు అంటే గౌరవంగా ఉండాలి.. మీరు వాడు ఏ ది చెబితే అది రాస్తారా? మీరేమైనా పోస్ట్‌మన్ ఉద్యోగం చేస్తున్నారా? అంటూ ఆడియోలో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాయిస్‌తో ఉన్న ఈ రెండు ఆడియోలు సోషల్ మీడియా వేదికగా కలకలం రేపుతున్నాయి.రసమయి ఏకంగా కవ్వంపల్లిపైనే కాకుం డా కుటుంబ సభ్యులపై కూడా అసభ్యపదజాలంతో విరుచుకుపడటం కాంగ్రెస్ వర్గీ యుల ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే మానకొండూర్ నియోజకవర్గం తి మ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కవ్వంపల్లి అనుచరులు కరీంనగర్ సీపీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండ ల కేంద్రాల్లో రసమయి బాలకిషన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే బెజ్జంకి మండలం గుండారంలోగల రసమయి బాలకిషన్ ఫాంహౌజ్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు గంట లపాటు ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

# నందినగర్ లో వార్ రూమ్..

**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బిఆరెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో గెలవాలని బీఅరెస్ వార్ రూమ్ నుంచి నేతలకు, ఇన్చార్జీలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. వార్ రూమ్ నుంచి ఎవరెవరు మానిటరింగ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్న ఇన్చార్జీలకు ఇచ్చిన టాస్క్ ఏంటి..? జూబ్లీహిల్స్‌లో కారు ప్రచార వ్యూహంపై.. ప్రత్యేక కథనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నంది నగర్‌లోని కేసీఆర్ నివాసంలో వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార వ్యూహాలను అక్కడి నుంచే అమలు చేస్తూ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌కు ఒక ఇన్చార్జిని ఇప్పటికే నియమించిన పార్టీ.. మరో 55 మంది ఇన్చార్జిలను బూతుల వారిగా నియమించింది.55 మంది ఇన్చార్జిలతో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు సైతం తరలివచ్చి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లి ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లకపోతే ఓటర్లకు, లీడర్లకు మధ్య గ్యాప్ ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి స్థానిక కేడర్‌కే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తూ వాళ్లతో ప్రచారం చేసేలా షెడ్యూల్ ని ఖరారు చేశారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా.. బస్తీలపై ఎక్కువ దృష్టి పెట్టేలా వ్యూహ రచన చేస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా అయితే ఫార్ములాను అమలు చేసిందో అదే ఫార్ములాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అమలు చేయాలని డిసైడ్ అయింది గులాబీ అధిష్టానం. అందులో భాగంగానే నందినగర్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మహమ్మద్ అలీ, పద్మారావు గౌడ్ వార్ రూమ్ ఇన్చార్జీలుగా ఉన్నారు. ఎప్పటికప్పుడు జూబ్లీహిల్స్‌లో ప్రచార సరళిని, జనాల నాడీని విశ్లేషిస్తూ వ్యూహాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా..కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి గడపకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించిన బాకీ కార్డ్ లను పంపిణీ చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులకు.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనకు తేడా చూపుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని చూస్తోంది.

# బాత్ రూమ్ లైట్ లో కెమెరా.. అడ్డంగా చిక్కిన ఓనర్..

**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడీస్ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కెటమెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కెటమెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో




సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్.ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు.కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చ్ఛేసేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# ఏడాది నుంచి జీతాల కోసం ఎదురు చూపులు

**ఖమ్మం, అక్టోబరు 18, ( వెలుతురు)**

దాదాపు ఏడాది నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోయినా గెస్ట్ లెక్చరర్లు అవేమి పట్టించుకోకుండా పాఠాలు చెబుతున్నారు. నేడు కాకపోతే, రేపైనా జీతం అందిస్తుందన్న ఉద్దేశంతో తమ బాధ్యతలను విస్మరించలేదు. తమను గెస్ట్ లెక్చరర్లుగా గుర్తించింది కాబట్టి జీతాలు విడుదల చేసే సమయంలో అన్యాయం చేయదని భావించారు. ఇప్పుడు అదే వారి కొంపముంచింది.జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జాబితాలో కొంతమంది పేర్లు లేకపోవడంతో అవాక్కవటం వారి వంతయింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా? లేక ప్రభుత్వం కొంతమంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతినిచ్చిందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు మాత్రం జీతాలు రాని గెస్ట్ లెక్చరర్లకు అన్యాయం జరగనివ్వబోమని, అందరికీ న్యాయం చేస్తామని చెబుతోంది. జిల్లావ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలలో దాదాపు 34 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. సంబంధిత శాఖ విడుదల చేసిన జీతాల జాబితాలో వీరందరి పేర్లు లేకపోవడం గమనార్హం! ఇలా ఎందుకు జరిగిందనే విషయం పై భిన్న రకమైన వాదనలు వినిపిస్తున్నాయి. జాబితా రూపొందించే క్రమంలో సీనియర్ గెస్ట్ లెక్చరర్లను తొలి జాబితాలో, జూనియర్ గెస్ట్ లెక్చరర్లను మలి జాబితాలో చేర్చిందని తెలుస్తోంది. అందుకే మొదట విడుదలైన జీతం జాబితాలో అందరి పేర్లు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు సమాచారం.అధికారులు చెబుతున్న ప్రకారం జీతాలు అందుకున్న జాబితాలో సీనియర్ల పేర్లు ఉండాలి. కానీ జాబితా చూస్తే ఏడెనిమిది ఏళ్ల నుంచి బోధన చేస్తున్న వారి పేర్లు సైతం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక కొత్తగా మొదలైన జూనియర్ కళాశాలలో బోధనకు నియమితులైన గెస్ట్ లెక్చరర్ల పేర్లను కూడా మలి జాబితాలో చేర్చామని, అందుకే ప్రస్తుత జాబితాలో వీరి పేర్లు లేవని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా, కొత్తగా ఏర్పడిన కళాశాలలో సైతం ఒకరి పేరు ఉండి మరొకరి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల గెస్ట్ లెక్చరర్లు జీతాలు అందుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది వరకు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేసేవారు. ఆ తర్వాత ప్రభుత్వం 1256 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన పోస్టులకు మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు అనుమతిస్తామని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 398 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే ఈ ఏడాది మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టుల్లో కొన్ని సెకండ్ వేకెన్సీ, క్లియర్ వేకెన్సీల్లో సర్దుబాటు అవటంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 185 పోస్టులు పోస్టులకు ఖాళీ ఏర్పడింది. ఇక దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కొత్త కళాశాలకు కూడా లెక్చరర్ల




అవసరం ఏర్పడింది. దీంతో ఆయా కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ద్వారానే బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా బోధన చేయాలంటే మరో వెయ్యి గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అవకాశం ఇవ్వాలని సంబంధిత శాఖ కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారు.అందుకు అంగీకరించని ప్రభుత్వం 398 మంది తోడు మరో 494 మంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతిని ఇచ్చింది. ఇందుకు ఇంటర్మీడియట్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకారం తెలిపారు. జిల్లాలో ఉన్న గెస్ట్ లెక్చరర్లను 398 మందికి సంబంధించిన జాబితాలో, అలాగే 494 మందికి సంబంధించిన జాబితాలో చేరుస్తూ తమకు పంపించాలని సంబంధిత శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా అధికారులు జాబితా పంపించారు. అంతకుముందు జిల్లాలో పనిచేసిన 70 మందికి గాను 34 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే అవకాశం దక్కించుకున్నారు. వీరే పాత, కొత్త కళాశాలల్లో సర్దుబాటు అయ్యారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జాబితాను పంపే క్రమంలో సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎవరిని ఏ జాబితాలో చేర్చిందో తేలటం లేదు. దీనివల్ల పాత కళాశాలలో పనిచేసే వారు, కొత్త కళాశాలలో పనిచేసే వారు, జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా జీతాలు అందుకునే వారి జాబితా గందరగోళంగా తయారయింది. దీంతో కొంతమంది జీతాలు అందుకోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణంగా రెండు మూడు నెలలకు ఓసారి జీతాలను అందిస్తుంది. అలాగే గెస్ట్ లెక్చరర్లకు కూడా అందిస్తూ ఉండి ఉంటే, ప్రస్తుతం విడుదల చేసిన జీతం జాబితాలో తమ పేరు లేకపోయినా వీరంతా పెద్దగా అసహనానికి గురి అయ్యేవారు కాదు. గెస్ట్ లెక్చరర్లు దాదాపు పది నెలలుగా జీతాలు అందుకోవటం లేదు. వీరంతా జీతం ఎపుడు వస్తుందా? తమ ఇబ్బందులు, అప్పులు ఎపుడు తీరుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇలాంటి సమయంలో అసలు జాబితాలో తమ పేరే లేదని తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వటం లేదని, అసలు జాబితాను తప్పులతడకగా ఎందుకు రూపొందించారని? ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం కోల్పోయిన లెక్చరర్ల కోసం మరో జాబితాను తయారు చేస్తామని, తమ శాఖ కమిషనర్ కు వెంటనే పంపిస్తామని సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.గతంలో పంపించిన జాబితాలోని వారికే ఇంకా జీతాలు అందలేదని, ఇక ఇప్పుడు తమ పేర్లను జత చేసి, జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపిస్తే వారి నుంచి ఆమోదం లభించేది ఎన్నడో, తమకు జీతాలు అందేది ఎపుడోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

గెస్ట్ లెక్చరర్ల జీవితానికి ఉద్యోగ భద్రత ఉండదని, దీనికి తోడు అధికారులు, ప్రభుత్వ తీరు వల్ల తాము జీతానికి కూడా నోచుకుని పరిస్థితి ఏర్పడిందని వీరంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకొని తమ పేర్లను జాబితాలో చేర్చాలని, తమకు జీతాలు సక్రమంగా అందించాలని పేర్లు గల్లంతయిన గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారుహిస్టరీ లెక్చరర్ గా నాకు దాదాపు 9 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం కూసుమంచి జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నాను. నేను పనిచేసిన ప్రతిచోట పూర్తి నిబద్ధతను చూపిస్తూ 100% ఫలితాలను రాబడుతున్నాను. జీతం లేని వేసవి రెండు నెలలు కూడా కళాశాల తరపున ప్రచారం చేస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహద పడుతున్నాను. ఇక తొమ్మిది నెలల నుంచి జీతం కూడా అందుకోవటం లేదు. ప్రస్తుతం జీతం అందుకునే జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం మాలాంటి వారికి న్యాయం జరిగేలా చూసి వెంటనే జీతాలు అందించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు సంబంధిత అధికారుల ఆమోదంతోనే బోధన చేసేందుకు రెన్యువల్ చేయించుకున్నాను. ఇప్పుడు జాబితాలో మా పేరు లేదంటే తప్పు ఎక్కడ జరిగిందోననే అనుమానాల వ్యక్తం అవుతు న్నాయి. ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా అనిపించుకోవడం కంటే, ఇలా ఉద్యోగం చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతున్నామని భావనలో ఉన్నాం. సంబంధిత శాఖ విడుదల చేసిన జాబితాలో మా పేరు లేకుండా ఉండటం చూస్తే మేము ఉద్యోగులమో, నిరుద్యోగులమో అర్థంకాని పరిస్థితి. మా లాంటివారికి అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు. జరిగిన పొరపాటున సరిచేసి మాకు వెంటనే జీతాలు అందేలా చూడాలి.

# జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్




రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు. మాజీ మంత్రులందరూ రంగంలోకి దిగారు. ఇప్పటికే బస్తీల్లో సభలు పెడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బుల్ డోజర్ వస్తుందంటూ కేటీఆర్ హెచ్చరిస్తున్నారు... మరొకవైపు కాంగ్రెస్ పార్టీకి కూడా ఇది సవాల్ గా మారింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులకు అప్పగించారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటిస్తున్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి బస్తీల్లో ఉండే పట్టుతో గెలుపు ఖాయమని భావిస్తున్నప్పటికీ సెంటిమెంట్ భయం కాంగ్రెస్ ను వెంటాడుతుంది. మంత్రులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎన్నికల వేళ రెండు మూడు సభల్లో పాల్గొనే అవకాశముందని అంటున్నారు. కాంగ్రెస్ కు ఈ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకం. ఎందుకంటే ప్రజల్లో ఏ మాత్రం ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పుకోవడానికి ఈ ఎన్నికల్లో గెలుపు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రచారంలో పాల్గొంటున్నారు. కిషన్ రెడ్డి ఎలాగైనా తన సన్నిహితుడైన దీపక్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు మరికొందరు కూడా రానున్న కాలంలో ప్రచారానికి వచ్చే అవకాశముందని అంటున్నారు. ఈ ఉప ఎన్నికల్లో గెలిచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, తమను గెలిపిస్తే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెపుతున్నారు. మరి మూడు పార్టీల్లో చివరకు గెలుపు ఎవరిదన్నది వచ్చే నెల 14వ తేదీన తేలనుంది

## భారీగా పట్టుబడుతున్న నగదు

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలను ఎన్నికల అధికారులు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి నేటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న కోటి రూపాయలకు పైగా నగదు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.టోలి చౌకీ వద్ద 10 లక్షల రూపాయల నగదు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నేడు నామినేషన్ ల స్వీకరణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ ప్రధాన పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ వేశారు.

## లంచం తీసుకుంటూ దొరికిన డీఐజీ..

**- రహస్య స్థావరంలో బయటపడ్డ ఆస్తుల గుట్టు!**



**ఛండీఘడ్, అక్టోబరు 18, ( వెలుతురు)**

రూ. 8 లక్షల లంచం తీసుకుంటుండగా ఓ డిఐజితో పాటు ఒక ప్రైవేట్ వ్యక్తిని సిబిఐ అరెస్టు చేసింది. అరెస్టయిన ఐపీఎస్ అధికారి 2009 బ్యాచ్ కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డిఐజి ఇల్లు, ఇతర ప్రాంగణాలలో జరిగిన దాడులలో సిబిఐ అనేక విలాసవంతమైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. సీబీఐ తెలిపిన ప్రకారం, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను పరిష్కరించేందుకు బదులుగా ఒక వ్యాపారవేత్త నుండి పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్ డిఐజి హర్చరణ్ సింగ్ భుల్లార్ రూ. 8 లక్షల లంచం డిమాండ్ చేశారు. తదుపరి పోలీసు చర్యలు తీసుకోకుండా ఉన్నాడని, చట్టవిరుద్ధమైన నెలవారీ చెల్లింపులు కూడా చేయాలని డిఐజి డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి నుంచి ఫిర్యాదు అందిన తర్వాత అక్టోబర్ 16న సీబీఐ కేసు నమోదు చేసింది. చండీగఢ్‌లోని సెక్టార్ 21లో ఒక ఉచ్చును పన్నారు. నిందితుడి మధ్యవర్తి ద్వారా రూ. 8 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ ఉచ్చులో, ఫిర్యాదుదారుడు డీఐజీకి కాల్ చేశాడని, ఆ అధికారి డబ్బు అందుకున్నట్లు అంగీకరించారని, మధ్యవర్తి, ఫిర్యాదుదారుడిని తన కార్యాలయానికి పిలిపించారని సీబీఐ పేర్కొంది. ఆ తర్వాత సీబీఐ బృందం డీఐజీని ఆయన కార్యాలయం నుంచి అరెస్టు చేసింది. ఈ దాడిలో, సిబిఐ డిఐజి ఇళ్ళు, ఇతర ప్రాంగణాల నుండి భారీ మొత్తంలో నగదు, విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. వాటిలో దాదాపు రూ. 5 కోట్ల నగదు, 1.5 కిలోల బంగారం, ఆభరణాలు, పంజాబ్‌లోని ఆస్తులకు సంబంధించిన అనేక పత్రాలు, మెర్సిడెస్, ఆడి కార్లు, 22 ఖరీదైన గడియారాలు ఉన్నాయి. విదేశీ మద్యం సీసాలు, తుపాకులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, ఇల్లు, ఇంటి ఆవరణ నుండి లాకర్ కీలు, 40 లీటర్ల విదేశీ మద్యం బాటిళ్లు, డబుల్ బ్యారెల్ గన్, ఒక పిస్టల్, ఒక రివాల్వర్, ఒక ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తి నుండి 2.1 మిలియన్ల రూపాయల నగదును కూడా సీబీఐ స్వాధీనం చేసుకుంది. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అక్టోబర్ 17న కోర్టులో హాజరుపరుస్తామని సీబీఐ అధికారులు తెలిపారు. మరిన్ని సోదాలు, దర్యాప్తులు కొనసాగుతున్నాయని సీబీఐ పేర్కొంది.

## అందుబాటులోకి డిజిటల్ రూపాయి యాప్




**ముంబై, అక్టోబరు 18, ( వెలుతురు)**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ప్రారంభించింది. ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి ప్రత్యేకత ఏమిటంటే, మీరు ఇంటర్నెట్ లేదా మొబైల్ నెట్‌వర్క్ లేకుండా కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మీరు దీన్ని నగదు రూపాయిల వలె ఖర్చు చేయవచ్చు. దీని కోసం మీరు ఏదైనాక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా బటన్ ప్రెస్ చేయాలి. అప్పుడు మీ చెల్లింపు విజయవంతంగా పూర్తవుతుంది. మీరు మీ డబ్బును డిజిటల్ పద్ధతిలో మీ వాలెట్‌లో ఉంచుకోవచ్చు. డిజిటల్ రూపాయి లేదా e? భారతదేశ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ . మీరు దీనిని భారతీయ రూపాయి డిజిటల్ అవతార్ అని కూడా చెప్పవచ్చు. మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా డిజిటల్ రూపాయిని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఇది మీ పర్సులో ఉంచిన నగదు లాంటిదే. తేడా ఏమిటంటే ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. మీరు దీన్ని మీ డిజిటల్ వాలెట్‌లో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. అలాగే, మీ ప్రతి లావాదేవీకి బ్యాంక్ ఖాతాకు యాక్సెస్ ఉండవలసిన అవసరం లేదు. ఈ యాప్‌ల లోమిమ్మల్ని మీరు నమోదు చేసుకున్న తర్వాత, మీరు ఏదైనా వ్యక్తి లేదా వ్యాపారానికి డబ్బు చెల్లించగలరు. ఈ ఫీచర్ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి. e? ప్రత్యేక లక్షణం ఆఫ్‌లైన్ చెల్లింపు. దీని కోసం టెలికాం కంపెనీల సహాయం, NFC ఆధారిత చెల్లింపునకు ఉపయోగపడుతుంది. అంటే, మీరు ఆఫ్‌లైన్ చెల్లింపు చేయడానికి ఇంటర్నెట్ అవసరం లేదు. దీనివల్ల డబ్బు లావాదేవీలు సులభంగా జరుగుతాయి. డిజిటల్ రూపాయి దేశంలోని చాలా బ్యాంకుల్లో వాలెట్‌లుగా అందుబాటులో ఉంది. ఎస్బీఐ, ఐసిఐసిఐ బ్యాంక్, IDFC ఫస్ట్ బ్యాంక్, YES బ్యాంక్, HDFC బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, కోటక్ మహీంద్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లలో ఇది ప్రారంభమవుతోంది.

## అపార్ట్ మెంట్ వద్దనుకుంటున్నారోచ్

**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

కాస్త దూరంగా పోయి అయినా ఇండిపెండెంట్ ఇళ్లే కొనాలనుకునేవారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారి కోసం హయత్ నగర్ హాట్ ఫేవరేట్ గా మారింది. చిన్న బిల్డర్లు 100 చదరపు గజం నుంచి 300 చదరపు గజాల వరకు ఇళ్లను



నిర్మిస్తున్నారు, ధరలు 45 లక్షల నుంచి 1 కోటి వరకు చెబుతున్నారు. హయత్‌నగర్ చుట్టూ రెసిడెన్షియల్ ప్లాట్లు ఇంకా అందుబాటులో ధరల్లోనే ఉన్నాయి, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో చదరపు గజానికి 35,000 నుంచి 50,000 వరకు. పెద్ద అంబర్‌పేట్‌లో 32,000 నుంచి 54,000 వరకు, పసుమాముల , తట్టి అన్నారంలో 42,000 నుంచి 60,000 వరకు ధరలు ఉన్నట్లుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు చెబుతున్నారు. హయత్‌నగర్ సమీపంలో భూమి ధరలు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఎకరానికి 3–4.5 కోట్లు, కొంచెం లోపల ?2–3 కోట్లు. రియల్ ఎస్టేట్ నిపుణులు, రీజియనల్ రింగ్ రోడ్ మరియు రింగ్ రైల్ వంటి అవసర సదుపాయాలు మొదలైన తర్వాత భూమి మరియు రెసిడెన్షియల్ ప్లాట్ ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అపార్టుమెంట్లు కూడా విరివిగా నిర్మిస్తున్నారు. చదరపు అడుగుకు 3,400 నుంచి ?4,200 వరకు. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: 45 లక్షల నుంచి 52 లక్షలు. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?55 లక్షల నుంచి 65 లక్షలు. రామోజీ ఫిల్మ్ సిటీ చుట్టూ కొన్ని డెవలపర్లు విల్లాలు నిర్మిస్తున్నారు. హయత్‌నగర్‌కు ఔటర్ రింగ్ రోడ్, విజయవాడ జాతీయ రహదారి ద్వారా మెరుగైన కనెక్టివిటీ ఉంది. సమీపంలో రామోజీ ఫిల్మ్ సిటీ, సంఘి టెంపుల్, మౌంట్ ఓపెరా వంటి ఆకర్షణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ , ఫార్మా కాలేజీలు ఉన్నాయి. రీజినల్ రింగ్ రోడ్ , రీజియనల్ రింగ్ రైల్ ప్రాజెక్టులు హయత్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాయి. హయత్‌నగర్‌లో చాలా మంది కొనుగోలుదారులు ప్రాపర్టీలను ఇన్వెస్ట్‌మెంట్ పరంగా కొంటున్నారు.

## రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు

**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతున్నాయి? తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ.ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం



న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్. ఈ క్రమంలోనే కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న మంత్రుల తీరుపై ఆగ్రహంగా ఉన్న ముఖ్యమంత్రి..తీరు మార్చుకోవాలని సూచించారట. మంత్రుల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే..ఇంటర్నల్‌గా డిస్కస్ చేసుకోవాలి కానీ.. మీడియాకెక్కి రచ్చ చేస్తుంటే ప్రభుత్వం పరువు పోతుందని..ఓ సీనియర్ మంత్రి వాపోయినట్లు టాక్. ప్రతిపక్షాల ముందు చులకన కావొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆగ్రహంగా ఉన్నారట. మంత్రులకు అనుమానాలు, అపోహలు ఉంటే..నేరుగా తనతో మాట్లాడొచ్చని..అలా కాకుండా..ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోవడం ఏంటని..క్లాస్ తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్ టైమ్ వివాదాస్పద మంత్రులపై యాక్షన్ తప్పదని చెప్పకనే చెప్పారట ముఖ్యమంత్రి. నిత్యం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తూ..ఏదో ఒక వివాదంతో మీడియాకు ఎక్కుతున్న మంత్రులపై వేటు తప్పదని అంటున్నారట. అందులో భాగంగానే వివాదాస్పద మంత్రుల శాఖలపై సీఎంవో నిఘా పెట్టిందట. ఈ క్రమంలోనే కొండా సురేఖ శాఖలోని ఓఎస్డీని తప్పించారని అంటున్నారు. కాంట్రవర్సీల్లో నిలుస్తున్న మంత్రులను కూడా తప్పించేందుకు కూడా వెనకాడబోమంటున్నారట. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న మిగిలిన మూడు పోస్టులు భర్తీ చేసేప్పుడు..ఇప్పుడున్న క్యాబినెట్ మంత్రుల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయట. అవసరమైతే కొందరు మంత్రులను తప్పించడమో .. లేకపోతే శాఖలను మార్చడమో చేయాలని భావిస్తున్నారట. ఇదే విషయాన్ని మంత్రులకు సుతిమెత్తంగా సీఎం రేవంత్ వివరించారన్న టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో వినిపిస్తోంది. ఏదేమైనా మంత్రుల ఆధిపత్య పోరు తలనొప్పిగా మారుతుండటంతో పాటు..జనరల్ ఎలక్షన్ రేసు మొదలవుతున్న టైమ్‌లో ఇలాంటి విషయాల్లో ఏ మాత్రం జాప్యం చేయొద్దని సీఎం రేవంత్ ఫిక్స్ అయ్యారట. మరి ముఖ్యమంత్రి అల్టిమేటంతో అమాత్యుల తీరు మారేనా? లేకపోతే ఇలాగే గ్రూప్‌వార్‌ను కంటిన్యూ చేస్తారా అనేది చూడాలి.

## నెగిటివ్ ప్రచారమే అస్త్రం

**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నియోజకవర్గం జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక బరిలో ప్రధాన పార్టీలన్నీ తమ శక్తిని ప్రదర్శిస్తున్నాయి. నవంబర్ 11న జరగనున్న పోలింగ్ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటివరకు మూడురోజుల్లోనే 33 నామినేషన్లు దాఖలు కావడం ఎన్నికల వేడిని స్పష్టంగా చూపిస్తోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో ఎన్నిక వచ్చింది. ఈసారి బీఆర్ఎస్ మాగంటి సునీతను బరిలో దించింది. అందరికన్నా ముందే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో ముందు ఉంది. పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆమె తరఫున బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. బీఆర్ఎస్ ప్రధాన వ్యూహం.. ‘స్థిరత్వం, స్థానిక అభివృద్ధి‘ అనే అంశాలపై ప్రజల్లో నమ్మకం కల్పించడం. అదే సమయంలో నకిలీ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రాజకీయ అజెండాను మలచిందిమాజీ ఎంఐఎం అభ్యర్థి నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ తరఫున బరిలో దిగుతున్నారు. నియోజకవర్గంలో యువత, బీసీ వర్గాలపై పెద్దగా దృష్టి పెట్టిన ఆయనకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ బలమైన మద్దతు అందిస్తున్నారు. కాంగ్రెస్ వ్యూహం సులభం.. “భారాస పాలనలో అసమానతలు, అవినీతి, నిరుద్యోగం” అనే అంశాలను ప్రజల ముందుంచి స్వరూప మార్పు అవసరమని ప్రజా ప్రచారం. భారతీయ జనతా పార్టీ నుంచి లంకల దీపక్ మళ్లీ




తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ఈసారి జాతీయ నాయకత్వం మద్దతుతో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. భాజపా వ్యూహం.. ‘రెండు పార్టీల దుర్వినియోగం మధ్య శుభ్రపాలన ప్రత్యామ్నాయం‘ అనే కథనంపై ఆధారపడి ఉంది. కేంద్రమంత్రులు రాబోయే రోజుల్లో ప్రచార బరిలోకి దిగనున్నట్టు సమాచారం. రీజనల్ రింగ్ రోడ్ నిర్వాసితులు, నిరుద్యోగులు, బీసీ రిజర్వేషన్ ఉద్యమకారులు కూడా నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరి దాఖలాలు అధికార పక్షాలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య హక్కుల ప్రాతిపదికన వీరి ప్రయత్నం ఈ ఎన్నికను మరింత ఉత్కంఠభరితంగా మార్చుతోంది. కాంగ్రెస్ నకిలీ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆ ఓట్లు గత ప్రభుత్వ కాలంలో బీఆర్ఎస్ చేర్చినవే అని కాంగ్రెస్ తిప్పి కొడుతోంది. ఇక బీజేపీ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపిస్తోంది. ఈ మాటల యుద్ధం ప్రస్తుతానికి ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో నాయకుల ప్రత్యుత్తరాలు, రోడ్‌షోల్లో హోరెత్తే నినాదాలు ఎన్నిక వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఓటర్ల మద్దతు, కుల సమీకరణలు, అభివృద్ధి అభ్యర్థి గెలుపులో నిర్ణయాత్మకమవుతాయి. బీఆర్ఎస్ సానుభూతి వ్యూహం ముందుకు రావడంతో, కాంగ్రెస్, భాజపా ఆధిపత్యం సాధించడానికి ప్రబల ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఉపఎన్నిక కేవలం ఒక స్థానిక పోరు కాదు %–% ఇది హైదరాబాద్ నగర రాజకీయ దిశను నిర్ణయించే పరీక్ష. మూడు ప్రధాన పార్టీలకు ఇది ప్రతిష్ఠాత్మక సమరం, ప్రజలకైతే అభివృద్ధి, విశ్వసనీయతకు పరీక్ష.

## కొండాను కాపాడిన బీసీ నినాదం

**వరంగల్, హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో ఇరుక్కోవడం, తర్వాతా ఆ వివాదం సద్దుమణగడం కొంతకాలం నుంచి రివాజుగా మారింది. అయితే, మాజీ ఓఎస్టీ సుమంత్ వ్యవహారం ఆమె పదవీ గండం వరకు దారి తీసింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పదవి నుండి సురేఖ ను తప్పించాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారన్న వార్తలు వచ్చాయి. ఇదే పరిస్థితుల్లో కొండా సురేఖ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలిచి మాట్లాడడం జరిగింది. మాజీ ఓఎస్టీ సుమంత్ దక్కన్



సిమెంట్ ప్రతినిధులను గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇదే క్రమంలో సుమంత్ ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ నివాసానికి రావడం, అక్కడ సురేఖ కుమార్తె సుష్మిత వారిని అడ్డగించడం జరిగింది. ఈ సందర్భంలో సుష్మిత సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. గతంలోను సినీ ప్రముఖుడిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మంత్రులతోను, వరంగల్ జిల్లా నేతలతోను ఉన్న విబేధాలు కారణంగా ఆమెను పదవి నుండి తొలగిస్తారన్న ప్రచారం బాగా సాగింది. ఏకంగా తనపైన, తన కుటుంబ సభ్యులపైన క్యాబినెట్ మంత్రిగా ఉండి కొండా సురేఖ, ఆమెతో పాటు సుష్మిత ఎలా వాఖ్యలు చేస్తారని సీఎం ఇతర మంత్రుల వద్ద వాపోయినట్లు సమాచారం. ఏ చర్య తీసుకోకుండా ఉంటే అది తన సమర్థత పైన, తన విశ్వసనీయతపైన అది ప్రభావం చూపిస్తుందని హై కమాండ్ తో కూడా వాదించినట్లు తెలిసింది. హైకమాండ్ సైతం పలు మార్లు వివాదాల్లో కొండా సురేఖ పేరు వినపడటం తమకు తలనొప్పిగా ఉందన్న అభిప్రాయంలో ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ ఇంటి వద్ద భద్రత తగ్గించడం, ఆమె శాఖ ఫైళ్లన్నింటిని సీఎం తెప్పించారన్న వార్తలు వచ్చాయి. ఇక వేటు మంత్రి పదవి నుండి కొండా సురేఖ ను తొలగించడం ఖాయమన్న వార్తలు వచ్చాయి. అయితే ఆ తర్వాత సీన్ మారిపోయింది. కొండా వివాదం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ల వద్దకు చేరింది. క్యాబిటెన్ మీటింగ్ ఉన్నప్పటికీ కొండా సురేఖను పార్టీ అధిష్టానం పిలిచి ఈ వివాదంపై చర్చించింది. ఈ వివాదాన్ని తాను హైకమాండ్ కే వదిలేస్తున్నానని, వారే దీన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆ సమావేశం ముగిసాక మీడియా ముందు తెలిపింది. వేటు తప్పదన్న తరుణంలో కొండా సురేఖను రెండు కారణాలు కాపాడాయని తెలుస్తోంది. హిందుత్వ ఎజెండాతో బ్జీజేపీ దేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకుంటుంటే, దానికి విరుగుడుగా కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదం ఎత్తుకుంది. అందుకు తొలి ప్రయోగ శాల తెలంగాణ రాష్ట్రం అయింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. కోర్టుల్లో ఇది నానుతున్నా ప్రజల్లోకి మాత్రం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పెద్ద ఎత్తును ఆ పార్టీ తీసుకెళ్తోంది. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఈ బీసీ మంత్రం తమ పార్టీని కేంద్రంలోను, అధికారంలోను తీసుకువస్తుందన్న ఆశతో హస్తం నేతలు ఉన్నారు. ఈ క్రమంలో క్యాబినెట్ లో బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను తొలగిస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుదన్న ఆలోచనతో రేవంత్ రెడ్డి పట్టుబట్టినా అధిష్టానం మాత్రం నో చెప్పినట్లు సమాచారం. బీసీ నినాదంతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా చర్చ లేవనెత్తుతుంటే క్యాబినెట్ లో ఉన్న బీసీ మహిళా మంత్రిని తొలగిస్తే అది మరింత వివాదం అవుతుందన్న ఆలోచనలో హైకమాండ్ పెద్దలు ఉన్నట్లు అర్థం అవుతుంది. కొండా సురేఖను తొలగిస్తే రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గం బీసీలే. ఈ తొలగింపు వ్యవహారం వారికి పార్టీపై నెగిటెవ్ సంకేతాలు పంపుతుందన్న నిర్ణయానికి కాంగ్రెస్ పెద్దలు వచ్చినట్లు సమాచారం. కొండా సురేఖను పదవి నుండి తొలగిస్తే బీసీలపై ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అన్న విమర్శను బీసీ సంఘాల నుండి అటు ప్రతిపక్షాల నుండి ఎదుర్కోకక తప్పని పరిస్థితి వస్తుందన్న భయంతోనే కాంగ్రెస్ హైకమాండ్ రేవంత్ రెడ్డి పట్టుబట్టినా వద్దని వారించినట్లు సమాచారం. మరో వైపుఈ వివాదాన్ని ఇప్పటికే కొండా సురేఖ వర్గీయులు బీసీ వర్సెస్ రెడ్ల మధ్య పోరుగా అభివర్ణించడాన్ని కూడా అధిష్టానం దృష్టికి వచ్చి కొండా సురేఖపై ఎలాంటి చర్యకు పచ్చజెండా ఊపలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో పాటు మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రతీ చోట మాట్లాడుతోంది. అలాంటిది క్యాబినెట్ నుండి మహిళను తప్పించడం కూడా మహిళలకు తప్పుడు సంకేతాలు పంపుతుందన్న ఆలోచన పార్టీ పెద్దలు చేసినట్లు హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. ఇన్ని మైనస్ పాయింట్లు ఉండటంతో ఈ వివాదానికి ప్రస్తుతం ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ కు, మంత్రి కొండా సురేఖకు సర్దిచెప్పినట్లు చెబుతున్నారు. బీసీ మంత్రి కావడం వల్ల కొండా సురేఖను పదవి నుండి తప్పించకపోవడానికి ప్రధాన కారణం అయితే, రెండో కారణం కొండా సురేఖ కుమార్తె సుష్మిత వ్యాఖ్యలు కూడా ప్రధాన కారణంగా మారింది. మాజీ ఓఎస్టీ సుమంత్ గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలపై ఆమె మీడియా ముందు మాట్లాడుతూ ఈ వివాదంలోకి సీఎం రేవంత్ రెడ్డిని లాగడం ఇక్కడ కీలక మలుపుగా చెప్పవచ్చు. పోలీలుసులు చెబుతున్నట్లు సుమంత్ గన్ తో బెదిరించిన వ్యవహారం అంతా సీఎం సన్నిహితుడైన రోహిన్ రెడ్డి కార్యాలయంలోనే జరిగింది మీడియా ముందు చెప్పడంతో దీంట్లో సీఎం ను భాగస్వామ్యుడ్ని చెసినట్లయింది.

సీఎం రేవంత్ రెడ్డినే గన్ ఇచ్చి పంపారు అన్న వ్యాఖ్యలు తెలంగాణ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అంతే కాకుండా సీఎం సోదరులు దందాలు చేస్తున్నారని, వారికి పోలీస్ భద్రత ఎందుకన్న సుష్మిత వ్యాఖ్యలు సీఎంను ఇరకాటంలో పడవేశాయి. అంతే కాకుండా ఢిల్లీలో తన తల్లిని పార్టీ అధ్యక్షుడు ఖర్గే ముందే అవమానించారని చెప్పడం కూడా కొన్ని వర్గాల్లో కొండా సురేఖకు సింపతీని అందిచాయి. సుమంత్ వ్యవహారం సాగదీసి విచారణ జరిపితే అక్కడ రోహిన్ రెడ్డి పైన కూడా విచారణ జరపాలన్న డిమాండ్ కొండా వర్గం నుండి రావచ్చు. ఇది రాజకీయంగా సీఎంకు ఇబ్బదికరంగా మారవచ్చు అన్న కారణంతో హై కమాండ్ కూడా దీన్ని ఇంతటితో వదిలేయాలని ఇరు వర్గాలకు చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డే తన తల్లిపై కుట్రకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించడంతో అటు ప్రజల్లోను సీఎం రేవంత్ వ్యవహారంపై ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరో వైపు మంత్రి పదవి నుండి తప్పించడానికి రెడ్డి మంత్రులు కుట్ర చేస్తున్నారన్న మరో ప్రధాన ఆరోపణ రాష్ట్రంలో కుల పంచాయతీకి తెరలేపినట్లయింది. ఇదే కాకుండా టెండర్ల విషయంలోను తమ వర్గానికి అప్పగించడంలో మంత్రులు జోక్యం చేసుకుంటున్నారన్న అంశాన్ని కూడా సుష్మిత మీడ్షియ ముందు చెప్పడం పార్టీకి ఇబ్బంది కలిగించేలా పరిణమించాయి. ఈ క్రమంలోనే కొండా సురేఖ మీడ్షియ ముందు మాట్లాడుతుందని సమాచారం బయటకు రాగానే దీన్ని ఇంతటితో ఆపకపోతే పార్టీకి చెడ్డపేరు రావడం ఖాయమన్న ఆలోచనలతో హైకమాండ్ రంగంలోకి దిగింది. పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ ఇరు వర్గాలకు సర్దిచెప్పి ప్రస్తుతానికి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టడం జరిగింది. అయితే ఏది ఏమైనా కొండా సురేఖ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి మధ్య తగాదా ప్రభుత్వంలోని లుకలుకలను బయటపెట్టింది. మంత్రుల మధ్య విబేధాలు ఈ వ్యవహారంతో రచ్చకెక్కాయి. అవినీతి, బెదిరింపులు జరుగుతున్నాయన్న మచ్చ కాంగ్రెస్ సర్కార్ పై పడింది. అయితే రానున్న కాలంలో ఈ వివాదాలు, సమస్యలకు రేవంత్ సర్కార్ ఎలా ముగింపు ఇస్తుందో వేచి

cinema

# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా

ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్థంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.




# స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం

## అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్

తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.




# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా

## నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.


# రశ్మిక మదంన్న థామా..రెండున్నర గంటలు

బాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటిస్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ హారర్ మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూట్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్ధామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే



సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.

# సరదాగా సాగే ప్రేమకథ



## కిరణ్ అబ్బవరం..కె ర్యాంప్

జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్. ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే




ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ న్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురలీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశా రు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్‌ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.

## రోడ్లు బాగు చేద్దామనుకుంటే రండి

**- మజుందార్ షా పోస్ట్‌కు డికె సమాధానం**



**బెంగళూరు, అక్టోబరు 18, ( వెలుతురు)**

రాజధాని బెంగళూరు రోడ్ల పరిస్థితిపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ విషయంపై బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. మజుందార్ షా రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చంటూ డీకే పేర్కొన్నారు. ఆమె వచ్చి అడిగితే.. ఆ గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని ఆమె ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్త వైరల్ అయ్యింది. దీనిపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. బెంగళూరులో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలకు అవసరమైనవన్నీ చేస్తున్నామన్నారు. ఈ విషయంపై బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఓ పోస్టు పెట్టారు.

## బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది

**- పండగ ముందు బంద్ నిర్వహణపై ఆగ్రహం**

**- బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు**



**హైదరాబాద్, అక్టోబరు 18, ( వెలుతురు)**

దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెప్పారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాసారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్ధిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

## ఎంపిల నివాస సముదాయంలో అగ్నిప్రమాదం

**- సకాలంలో ఫైర్ ఇంజిన్లు రావడంతో తప్పిన ముప్పు**



**న్యూఢిల్లీ, అక్టోబరు 18, ( వెలుతురు)**

దిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలను అదుపులోకి తెచ్చాయి. రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి ఎదురుగా ఈ నివాస సముదాయం ఉంది. అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల నివాసాలు ఇందులో ఉన్నాయి. బాబా ఖరాగ్ సింగ్ మార్గ్‌లో ఉన్న బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న అధికారులు.. 14 ఫైర్ ఇంజిన్లను అక్కడ మోహరించారు. దాదాపు గంటపాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నివాస సముదాయాన్ని 2020లో ప్రారంభించారు.

## కానిస్టేబుల్ హంతకుడిని కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్యే

**నిజామాబాద్,అక్టోబర్ 18( వెలుతురు):**

నిజామాబాద్ నగరంలో జరిగిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌ను ఓ దొంగ కత్తితో హత్య చేస్తుండగా ప్రజలు తమకేమీ తెలియనట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. నిందితుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలని ఎమ్మెల్యే కోరారు.

# స్వచ్ఛమైన గాలి..ఆరోగ్యక జీవనం

**- కాలుష్యం కట్టడితో సాధ్యం**

**- స్వచ్ఛాంధ్రలో కలెక్టర్ పిలుపు**

**విజయవాడ, అక్టోబరు 18, ( వెలుతురు)**

స్వచ్ఛమైన గాలితో మనం ఆరోగ్యకరంగా జీవన ప్రయాణం కొనసాగించ వచ్చని.. ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేస్తూ కాలుష్య కట్టడికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. క్టోబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,





సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం స్థానిక రైతులకు కిలో రూ. 10కే వర్మీ కంపోస్టును అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ, పీఎం సూర్యఘర్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర అ 2047 సాకారానికి ముందడుగుగా ప్రతిఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, విస్తృతంగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడం, పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే విధానాలను అనుసరించడం, పంట అవశేషాల్ని కాల్చకుండా నివారించడం వంటివి పాటించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ రోజు క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) ఇతివృత్తంతో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. మన దైనందిన జీవితంలో పర్యావరణహిత మార్గాలను అనుసరించడం ద్వారా మన భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అత్యంత విలువైన బహుమతిగా అందిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా పర్యావరణహితంగా దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుందామని, నిత్య జీవితంలో పర్యావరణహిత విధానాలను అనుసరిద్దామని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ÷ార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహ కంపోస్టు పిట్‌తో పాటు ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ–బైక్, సైకిళ్ల ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో పాటు తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా ఇస్తూ వ్యర్థాల నిర్వహణలో కీలక భాగస్వాములవుతున్న మహిళలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు.కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఎంపీపీ జి.భారతి, గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామ పెద్దలు ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

**- ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ**

**- కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడడం సిగ్గుచేటు**

**- చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు**

**- మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి**

**విజయవాడ, అక్టోబరు 18, ( వెలుతురు)**

ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి



జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టా÷–గ్గ్÷ట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## బర్తరఫ్ తప్పదా...

**వరంగల్, అక్టోబరు 18, ( వెలుతురు)**

మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడానికి ప్రభుత్వం లాంఛనాలు పూర్తి చేస్తోంది. దీనికి సంబంధించిన ముందస్తు సంకేతాలు అన్నీ కనిపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులెవరూ కొండా సురేఖకు రిపోర్టు చేయవద్దని.. ఆమె అధీనం వల్ల ఉన్న ఫైల్స్ అన్నీ స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో మంత్రులకు ప్రోటోకాల్ ప్రకారం ఇచ్చే భద్రతను కూడా తొలగించారు. వరంగల్ తో పాటు హైదరాబాద్ లో కూడా కొండా సురేఖ ఇళ్ల వద్ద భద్రతను తొలగించారు.మంత్రివర్గం నుంచి ఆమెను తప్పిస్తున్నట్లుగా సమాచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కార్యాలయానికి పంపించారని తెలుస్తోంది. కొండా సురేఖ వ్యవహారం హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి.. ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించేందుకు అనుమతి తీసుకున్నారు ఇప్పటికే ఆమె విషయంలో ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు హైకమాండ్ వద్ద ఉన్నాయి. పార్టీ నేతలతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు కూడా ఫిర్యాదు చేశారని చెబుతున్నారు.తరచూ వివాదంలో ఇరుక్కుంటున్న కొండా సురేఖకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మేడారం జాతర అభివృద్ధి పనుల నుంచి దేవాదాయ శాఖ నుంచి



తప్పించింది. మేడారంలో అభివృద్ధి పనులను ఆర్ అండ్ బి శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పనులను దగ్గరుండి నాణ్యతతో పాటు భక్తుల సౌకర్యాల కల్పన విషయంలో దేవాదాయ శాఖకు అంత సాంకేతికత లేదని భావించిన ప్రభుత్వం ఈ పనులను రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. మేడారం జాతర పనులలో ఇక దేవాదాయ శాఖకు సంబంధం లేదు. ఇక రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షణలోనే మేడారం పనులు జరగనున్నాయి... అంతా ఆర్ అండ్ బి మాత్రమే చూసుకునేలా ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మేడారంలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర కు సంబంధించి అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం 101 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ పనుల టెండర్లలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మనుషులకు ఇచ్చారని, తమ శాఖ పరిధిలోని అంశమైనా తమను పట్టించుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని కొండా కుటుంబీకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వివాదం చెలరేగింది. కొండా మురళి పొంగులేటి పై హైకమాండ్ కు ఫిర్యాదు చేయడంతో పాటు మేడారం పనుల పరిశీలనకు మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం కూడా రాజకీయంగా చర్చకు దారి తీసింది... దీంతో ప్రభుత్వం మేడారంలో అభివృద్ధి పనులను పర్యవేక్షణ బాధ్యత రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఇప్పుడు కొండా సురేఖ ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాలి. ఇప్పటికే కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ను సస్పెండ్ చేయడమే కాకుండా తాజాగా తీసుకున్న నిర్ణయంతో కొండా సురేఖకు చెక్ పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లు కనపడుతుంది. ఇప్పటికే వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేలందరూ ఏకమై కొండా సురేఖ వ్యవహార శైలికి వ్యతిరేకంగా అధినాయకత్వానికి ఫిర్యాదు చేశారు. తరచూ ఏదో ఒక ఘటనతో పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిని కొండా కుటుంబానికి రేవంత్ రెడ్డి ఒకింత చెక్ పెట్టేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని తెలిసింది.

## న్యాయవాదులు అంకితభావంతో పనిచేయాలి

**- కొత్త కోర్టు భవన సముదానికి శంకుస్థాపన**

**జనగామ,అక్టోబర్ 18( వెలుతురు):**

కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించడానికి న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులు కూడా అంకితభావంతో పనిచేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి సూచించారు. జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్‌లో 10 ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగా నిర్మించే భవనాల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కక్షిదారుల కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు , రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, సీనియర్ సివిల్ జడ్జిలు,తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com